# తిరుపతి ఖ్యాతిని పెంచినందుకు సిఎంచే అభినందనలు



తిరుపతి కార్పొరేషన్, అక్టోబర్ 7 ప్రభాతవార్త : స్వచ్ఛ సర్వేక్షన్ 2022లో తిరుపతి నగర ఖ్యాతిని పెంచినందుకు అభినందనలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రత్యేక ప్రసంసలు తెలియ జేసినట్లు తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ శిరీషా, కమిషనర్ అనుపమ అంజలి అన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మున్సిపల్ మంత్రి ఆదిమూలం సురేష్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీలక్ష్మీ తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీషా, కమిషనర్ అనుపమ అంజలి కలిసారు. వారు మాట్లాడుతూ భారతదేశంలోని 3700 నగరాల్లో ఒకటి నుంచి పది లక్షల జనాభా కలిగిన అత్యంత పరిశుభ్రత నగరాల్లో తిరుపతి నగరం మొదటి స్థానంలోనిలిచి ప్రెసిడెన్షియల్ అవార్డును సపాయిమిత్ర సురక్ష సెహార్‌గా తిరుపతి ఎంపిక కాబడ్డంతో ఈ నెల ఒకటవ తేదిన న్యూఢిల్లిలో భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు స్వీకరించడం జరిగిందన్నారు. తిరుపతి నగర పాలక సంస్థకు ఈ అవార్డు రావడానికి కృషి చేసిన వారందరికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అభినందనలు తెలియజేసారని, ముఖ్యమంత్రి చేతుల మీదుగా మరోసారి ఈ అవార్డును స్వీకరించడం వలన తమపై మరింత భాద్యత పెరిగిందని, భవిష్యత్తులో తిరుపతి నగరాన్ని మరింత అభివృద్ధి వైపు తీసుకెళ్లెందుకు అన్ని విధాల కృషి చేస్తామని వారు తెలియజేసారు. ఈ అవార్డు రావడానికి కృషి చేసిన తిరుపతి ప్రజలకు, నగర పాలక సంస్థ సిబ్బందికి, కార్మికులకు ఈ సందర్భంగా మరోసారి ఎమ్మెల్యే భూమన, మేయర్ డాక్టర్ శిరీషా, కమిషనర్ అనుపమ అంజలి కృతజ్ఞతలు తెలియజేసారు.




## కాణిపాకం ఆలయ...
# ఈఓపై బదిలీ వేటు

**-వివాదాస్పదమైన అభిషేకం టిక్కెట్ ధర పెంపు ప్రతిపాదన**

కాణిపాకం, అక్టోబర్ 7 ప్రభాతవార్త: సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో అమలు జరుగుతున్న ఆర్జిత సేవల్లో మార్పులు తీసుకు రావడానికి దేవస్థానం అధికారులు చేసిన ప్రయత్నాలు వివాదాస్పదం కావడంతో ఆలయ ఇన్‌చార్జి ఈఓ సురేష్‌బాబుపై ఆకస్మిక బదిలీ వేటు పడింది. ప్రధాన ఆలయంలో స్వామివారికి జరిగే ప్రత్యేక అభిషేకం (పంచామృతాభిషేకం) టిక్కెట్ ధర పెంపు ప్రతిపాదన వివాదాస్పదంగా తయారైంది. అసాధారణ రీతిలో అభిషేకం టిక్కెట్ ధరను 700 నుండి ఒక్కసారిగా ఐదు వేల రూపాయలకు పెంచుతూ ఆలయ అధికారులు సిద్ద ం చేసిన ప్రతిపాదనలు వివాదాస్పదమై చిలికిచిలికి గాలివానలా మారింది. ఈవివాదం రాష్ట్రస్థాయిలో చర్చినీయాంశం కావడంతో రాష్ట్ర దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు ఆలయ ఈఓపై శాఖపరమైన చర్యలకు ఉపక్రమించారు. ఈమేరకు సురేష్‌బాబును ఇన్‌చార్జి ఈఓ బాధ్యతల నుండి ఆకస్మికంగా రిలీవ్ చేశారు. ప్రస్తుతం ఆలయంలో అమలులో వున్న ఆర్జిత సేవల్లో మారు ్పలు తీసుకు రావడంతో పాటు పలు నూతన ఆర్జిత సేవలను ప్రవేశపెట్టడానికి దేవస్థానం అధికారులు ఆలయ వైదిక కమిటీ ఆమోదంతో ఉన్నతాధికారుల అనుమతి కోసం ప్రతిపాదనలు పంపారు. సుమారు వెయ్యేళ్ళ చరిత్ర కలిగిన కాణిపాకం ఆలయంలో స్వామివారికి వేకువ జామున 4 గంటల నుండి రాత్రి 9.30 గంటల వరకు పలు రకాల ఆర్జిత సేవలను నిర్వహిస్తున్నారు. ఈనేపథ్యంలో సుమారు 10 కోట్లు రూపాయల వ్యయ అంచనాలతో ప్రస్తుత అవసరాలతో పాటు భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఆలయాన్ని పునర్నిర్మించి ఆగస్టు 21న కుంభాభిషేకం నిర్వహించడంతో ఆలయంకు భక్తుల రాక గతంలో కన్నా అనూహ్యంగా పెరిగింది. దీనితో దేవస్థానం ఆదాయం పెంచుకోవడంపై ఆలయ అధికారులు దృష్టి సారిస్తూ నూతన సేవలను ప్రవేశపెట్టడానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ప్రస్తుతం ప్రధాన ఆలయంలో ఉదయం 5.30, 9, 11 గంటలకు మూడు వేళల్లో ప్రత్యేక అభిషేకాలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం భక్తుల రద్దీ గణనీయంగా పెరిగినందు వల్ల మూడు సార్లు నిర్వహించే ప్రత్యేక అభిషేకాన్ని ఒక్కసారి మాత్రమే నిర్వహించాలని, ప్రస్తుతం 700 రూపాయలుగా వున్న టిక్కెట్ ధరను ఐదు వేల రూపాయలకు పెంచాలని గత కొద్ది రోజుల క్రితం ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రజాభిప్రాయ సేకరణ పత్రాన్ని గత నెల 29న విడుదల చేశారు. దీనిపై భక్తులు, ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అయింది. అలాగే స్థానికంగా టిక్కెట్ ధర పెంపు ప్రతిపాదన వివాదాస్పదమైంది. ప్రత్యేక అభిషేకం టిక్కెట్ ధర పెంపు విషయమై తమ అనుమతి లేకుండా ప్రజాభిప్రాయ పత్రాన్ని విడుదల చేయడంపై పాలకమండలి ఛైర్మన్ మోహన్‌రెడ్డి ఆధ్వర్య ంలో సభ్యులు గురువారం చర్చించి ఆలయ అధికారుల అవగాహన రాహిత్యంతో తీసుకున్న ప్రత్యేక అభిషేకం టిక్కెట్ ధర పెంపు అభిప్రాయ సేకరణ పత్రాన్ని సామాన్య భక్తులను దృష్టిలో వుంచుకుని ఉపసంహరించునేలా నిర్ణయం తీసుకుంటున్నట్లు ప్రకటించారు. అలాగే ఆలయంలో ఆర్జిత సేవలు, పూజలు టిక్కెట్ ధరలను తాము పెంచడం లేదని, టిక్కెట్ ధరలను పెంచినట్లు మీడియాలో వస్తున్న వార్తలో వాస్తవం లేదని కూడా ఆలయ ఈఓ ఎంవి.సురేష్‌బాబు వివరణ ఇస్తూ ప్రకటన జారీ చేశారు. అయితే ఈవిషయం స్థానికంగా వివాదాస్పదం కావడం రాష్ట్ర దేవాదాయ ఉన్నతాధికారుల దృష్టికి వెళ్ళడంతో ఏకకాల అభిషేకం అమలు, టిక్కెట్ ధర పెంపు విషయమై వారు సీరియస్ అయ్యారు. దీనితో ఆలయ ఈఓ ఎంవి.సురేష్‌బాబు ప్రత్యేక అభిషేకం టిక్కెట్ ధర పెంపు నిర్ణయాన్ని ఏక పక్షంగా తీసుకున్నారంటూ రాష్ట్ర దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు శాఖాపరమైన చర్యలకు పూనుకున్నారు. ఈమేరకు శుక్రవారం సురేష్‌బాబును ఆలయ ఇన్‌చార్జి ఈఓ బాధ్యతల నుండి రిలీవ్ చేస్తూ ఆయన స్థానంతో కర్నూలు డిప్యూటీ కమీషర్ ఎస్.రాణా ప్రతాప్‌ను నియమిస్తూ శుక్రవారం మధ్యాహ్నం కమీషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆలయ ఇన్‌చార్జి ఈఓ బాధ్యతలు చేపట్టి ఐదు నెలలు కూడా పూర్తి కాకుండానే అభిషేకం టిక్కెట్ ధరల పెంపు ప్రతిపాదన వివాదాస్పదమై సురేష్‌బాబు ఆకస్మికంగా బదిలీ వేటుకు గురికావాల్సి వచ్చింది.

## నూతన ఈఓగా రాణా ప్రతాప్



ఈఓగా నియమితులైన రాణా ప్రతాప్

కాణిపాకం, అక్టోబర్ 7 ప్రభాతవార్త: ప్రముఖ పుణ్యక్షేత్రం కాణిపాకం స్వయంభు శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానం ఈఓగా ఎస్.రాణా ప్రతాప్‌ను నియమిస్తూ శుక్రవారం ప్రభుత్వం ఉత్వర్వులు జారీ చేసింది. ఆలయ ఈఓగా పనిచేస్తున్న ఎంవి.సురేష్‌బాబును స్వామివారి ప్రత్యేక అభిషేకం టిక్కెట్ ధర పెంపు వివాదం నేపథ్యంలో శాఖాపరమైన చర్యల్లో భాగంగా ఆలయ ఇన్‌చార్జి ఈఓ బాధ్యతల నుండి ఆకస్మికంగా తప్పించి కాకినాడ ఆర్‌జెసీగా మాత్రమే పరిమితం చేస్తూ దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు దేవాదాయశాఖ కర్నూలు ఇన్‌చార్జి డిప్యూటీ కమీషనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న రాణా ప్రతాప్‌కు కాణిపాకం దేవస్థానం ఈఓగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయశాఖ కమీషనర్ డాక్టర్ హరి జవహార్‌లాల్ ఉత్వర్వులు జారీ చేశారు. దీనితో రాణా ప్రతాప్ రెండు మూడు రోజుల్లో కాణిపాకం ఆలయ ఈఓగా బాధ్యతలు స్వీకరించనున్నట్లు తెలుస్తోంది.

## గడప గడపకు...
# ప్రభుత్వంకు అత్యంత ప్రాధాన్యత

**-కలెక్టర్ హరినారాయణన్**



చిత్తూరు, అక్టోబర్ 7 ప్రభాతవార్త: ప్రభుత్వం గడపగడపకు మన ప్రభుత్వం కార్యాక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని కలెక్టర్ హరినారాయణన్ స్పష్టం చేశారు. సచివాలయం పరిధిలో ప్రజాప్రతినిధుల పర్యటనలు మునిగిన వెంటనే వారు గుర్తించిన పనులను తక్షణం అంచనాలను రూపొందించి జిల్లా ప్రణాళిక అధికారి కార్యాలయానికి పంపాలని తెలిపారు. కలెక్టర్ హరినారాయణన్ శుక్రవారం జెడ్‌పి సిఈఓ ప్రభాకర్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ఎస్ఇ ఇంజనీర్ నాగజ్యోతి, పంచాయితీ రాజ్ ఎస్ఇ చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్అండ్‌బి, ఎపిఎస్‌పిడిసిఎల్ అధికారులు, మున్సిపల్ కమీషనర్‌లు, ఎంపిడిఓలు, తహసీల్దార్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ప్రతి నిధులు నిరంతరాయంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం క్షేత్ర స్థాయిలో జరుగుతుందన్నారు. ప్రజాప్రతినిధులు 100శాతం ఈ కార్యక్రమం పూర్తి చేసి వారు గుర్తించిన పనులకు సంభందించి అంచనాలను సిద్ధం చేసి జిల్లా ప్రణాళిక అధికారి కార్యాలయానికి అధికారులు సమర్పించాలన్నారు. రూ.5లక్షలు లోపు విలువైన పనులకు వెంటనే అనుమతి అందించాలని ఆపై ఉన్న పనులకు టెండర్‌లు పిలవాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని అత్యంత వేగంగా చేపట్టాలని తెలిపారు. జిల్లాలోని 171 గ్రామ సచివాలయాలలో 100శాతం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పూర్తి కాగా ఇందులో 105 గ్రామ సచివాలయ పరిధిలో పనులను గుర్తించడం జరిగిందన్నారు. పెండింగ్‌లో ఉన్న పనులను గుర్తించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని తెలిపారు. ఈ పనులకు పరిపాలన ఆమోదం పొందిన వెంటనే వేగంగా పనులు పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 815 పనుల కోసం ప్రతిపాధనలు వచ్చాయని ఇందులో 765పనులు రూ.5లక్షల విలువలోపు ఉన్నాయన్నారు. ఈ పనులను క్షేత్రస్థాయిలో పూర్తి చేయాలని తెలిపారు. అలాగే రూ.5లక్షల పైబడి ఉన్న పనులకు టెండర్లు పిలవాలని ఆయన ఆదేశించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజల నుండి సమస్యలపై 2599 సమస్యలపై అర్జీలు అధికారులకు వచ్చాయని తెలిపారు. కొన్ని మండలాల నుండి సమస్యలకు సంబందించి వివరాలు అందాల్సి ఉందని వీటిని రెండు రోజులలోపు అందించాలని సమందిత అధికారులకు సూచించారు.

# గదుల సిఫార్సుల ప్రత్యామ్నాయం!

**-తిరుపతికి వసతికల్పన విభాగం**

ప్రభాతవార్తప్రతినిధి–తిరుమల:
అనాదికాలం నుంచి దేశవిదేశాల్లోని భక్తులు తమ కష్టాలు, కోరికలు తీరిన వెంటనే తిరుమలకు చేరుకుని మొక్కులు తీర్చుకోవడం జరుగుతోంది. ఇలా వచ్చిన సామాన్యభక్తులు ఒకరాత్రి అయినా కొండపై దేవదేవుని చెంత నిద్రిస్తే తమ మొరవింటాడని విశ్వాసం వ్యక్తం చేస్తుంటారు. ఇలా తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య రోజుకు సరాసరి 90వేలకు పెరగడంతో గదుల కోరత తీవ్రంగా ఉంది. అంతేగాక ఉన్న 7వేల గదుల్లో కూడా పాలకమండలి పెద్దలు ,వివిధ అధికారులు సిఫార్సు లేఖలు పదుల సంఖ్యలో పంపుతుండటంతో అధికారులకు తలనొప్పి వ్యవహారంగా తయారైంది. ఉన్న తక్కువ గదుల్లో చాలావరకు పాలకమండలి పెద్దలు 30మంది వరకు ఒక్కొక్కరు ఐదారు సిఫార్సు లేఖలు తమ అనుచరులకు ఇచ్చేస్తుండటంతో ఏమి చేయాలనే అంతర్మధనం టిటిడి అధికారుల్లో వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో కొండపై గదుల కొరత కారణంగా తిరుమలలో వసతికి సంబంధించి గదుల కేటాయింపు, విచారణ కార్యాలయాలు కూడా వసతికల్పన విభాగాన్ని తిరుపతికి తరలించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. ఇవన్నీ కూడా సామాన్యభక్తులకు కొండపై మరింతగా వసతి కల్పించడమేనని టిటిడి ప్రకటన, ప్రస్తుతం తిరుమలలో సిఆర్ఓ , కౌస్తుభం, ఎంబిసి, పద్మావతి విచారణ కార్యాలయాలు చోట్లలో గదులు కేటాయింపు జరుగుతుంది. ఇవన్నీ కూడా త్వరలోనే తిరుపతికి తరలిపోనున్నాయి. గదులు లభించని భక్తులు తిరుపతిలోనే వసతి పొందేలా చూడనున్నారు. పద్మావతి విచారణ కార్యాలయం పరిధిలో 670గదులు, ముఖ్యులతో బాటు సామాన్యభక్తులు బసచేసే కాటేజీ, విశ్రాంతి గదులు ఎంబిసి పరిధిలో 683గదులు, సిఆర్ఓ, టిబి కౌంటర్‌ల పరిధిలో 6వేల వరకు గదులు ఉన్నాయి. ఈ గదులన్నీ రోజువారీగా భక్తులకు కేటాయిస్తుంటారు. ఈ గదుల్లో 2వేల గదులు ఆన్‌లైన్‌లో భక్తులకు కేటాయిస్తున్నారు. యాత్రికుల వసతి సముదాయాలు పిఎసి 1, పిఎసి 2, పిఎసి 3 లలో విశాలమైన హాళ్ళు, లాకర్లు ,మరుగుదోడ్లు సౌకర్యం, స్నానపుగదులు ఇలా 15వేలమంది వరకు భక్తులకు వసతి పొందే వీలుంది. ఇవన్నీ కూడా తిరుపతికితరలిస్తే సామాన్యభక్తులకు కొంతవరకు వసతి దొరకకుంటే తిరుపతిలో ఉండి దర్శన సమయానికి కొండకు రావడానికి సులభవుతుంది.

**రాత్రి అయితే ఇసుక తరలింపు దందా**

# స్వర్ణముఖి ఇసుక ఖాళీ!

శ్రీకాళహస్తి రూరల్, అక్టోబర్ 7 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని శ్రీకాళహస్తి రూరల్, ఏర్పేడు మండలాల నాయకులకు స్వర్ణముఖినది ఓ కామధేనులా మారింది. ఏ పార్టీ అధికారంలో ఉన్నా అధికారుల సహకారంతో వివిధ దందాలు సాగుతున్నాయి. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఇసుక తరలింపు దందా కాసుల సిరులు కురిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పైసా పెట్టుబడి లేకుండా ఇసుక దందా సాగుతుంది. గతంలో ఏర్పేడు మండలం కేంద్రంగా మునగల పాళెం పరిసరాల్లో స్వర్ణముఖిని ఖాళీ చేయగా, ప్రస్తుతం శ్రీకాళహస్తి మండలంలోని రామాపురం, వేడాంలు వేదికలుగా స్వర్ణముఖి నదిని ఖాళీ చేసే పథకం అమలు జరుగుతుంది. ఏర్పేడు మండలంలోని బండారుపల్లి నుంచి శ్రీకాళహస్తి పట్టణం వరకు స్వర్ణముఖి నది విస్తరించి ఉంది. ఇక్కడ పుష్కలంగా ఇసుక మెటలు వేసింది. దీనిని ఈ ప్రాంతానికి చెందిన ఓ నాయకుడు తన ఇష్టారాజ్యంగా డంప్ చేసుకొని జేబులు నింపుకుంటున్నారు.



**అధికారులకు తెలియదా?**

శ్రీకాళహస్తిలోని ఎవరైనా సామాన్యుడు నిరుపేద ఇళ్ళు నిర్మించుకోవాలంటే ఇసుక అనుమతి కోసం సంబంధిత అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేయాలి, విఆర్ఓ నుంచి అనుమతి కావాలి. దానిని రెవెన్యూ కార్యాలయంలో పరిశీలించాలి. ఇందుకు రెండు మూడు రోజులు రెవెన్యూ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేయాలి. తీరా అనుమతించటానికి సవాలక్ష ప్రశ్నలతో సతమతం చేస్తారు. తీరా అనుమతి వస్తుందో లేదో తెలియని దుస్థితి చోటు చేసుకుంది. ఇలాంటి వాతావరణం సామాన్యునికి చోటు చేసుకుంది. అయితే రాత్రికి రాత్రే స్వర్ణముఖిని ఖాళీ చేస్తున్న అధికారుల కంట పడటం లేదు. గ్రామాల్లో డంపింగ్ యార్డుల్లా నిల్వ చేసుకొని అమ్ముకుంటున్నారు. కానీ అధికార పార్టీ సిపార్సు కాబట్టి నిబంధనలు వర్తించవన్నట్లు మారింది. ఇసుక నిల్వలు, నాయకుల దందా ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. ఎవరైనా అడిగితే వారిపై ఏదో కేసులు నమోదు చేయించటం పోలీసు స్టేషన్ల చుట్టూ ప్రదక్షిణలు చేయించటంతో ఎవ్వరూ నోరు మెదపటం లేదు. పెదవి విప్పటం లేదు. ఈ ప్రాంతాల్లో ఇసుకకు తమిళనాడులో మంచి ధర పలుకుతుంది. ఈ వ్యాపారానికి పరోక్షంగా రెవెన్యూ అధికారుల సహాకారం కూడా ఉన్నట్లు చర్చించుకుంటున్నారు. ఇక ఏ శాఖకు ఆ శాఖ అధికారులకు ముడుపులు కూడా అందుతున్నట్లు జనం చర్చించుకుంటున్నారు.

**అడుగంటుతున్న భూగర్భ జలాలు:**

శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని మూడు మండలాలకు స్వర్ణముఖి జీవనదిగా ఉంది. పరివాహాక ప్రాంతాలు కీనీరుగా ఉంది. గతంలో స్వర్ణముఖి తీరంలో ఇసుక చేతులతో తొలగిస్తే మంచినీళ్ళు లభించేది. అలాంటి నేడు నది సుమారు నది నుంచి 15 అడుగుల లోతుకు కుంగిపోయింది. అయినా ఇప్పటికీ ఇసుక తరలింపును వదలిపెట్టడం లేదు. నదిలో ఇసుక తరలింపుతో భూగర్భజలాలు అడుగింటి పోతున్నాయి. గతంలో గట్టు మీద మోటార్‌పెట్టి నదిలో పైప్ పెట్టి నీటిని తొడుకునే వారు నేడు బోర్ వేసినా నీరు అందంటం లేదు. ఇప్పటికైనా అధికారులు ఇసుక తరలింపును అడ్డుకోకుంటే భావి తరాలకు ద్రోహం చేసిన వారౌతారని చర్చించుకుంటున్నారు.



స్వర్ణముఖి నది నుంచి ఇసుక తరలిస్తున్న దృశ్యం

## గాదంకి టోల్ ప్లాజాలో...
# ప్రయాణికులపై భౌతికదాడులు

**-ప్రయాణికులతో టోల్ ప్లాజాలో ఘర్షణ, దాడులు నిత్యకృత్యం - సిసి పుటేజీలలో వాస్తవాలు పరిశీలించాలన్న భాధితులు - టోల్ ప్లాజా పలుకుబడితో పోలీసుల అదుపులో బాధితులు**



చంద్రగిరి, అక్టోబర్ 7 ప్రభాతవార్త: గాదంకి టోల్ ప్లాజాలో ప్రయాణికులపై భౌతికదాడులు సర్వసాధారణం అవుతున్నా పట్టించుకునే నాధుడే లేరంటూ సర్వత్రా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని పనపాకం వద్ద ఏర్పాటు చేసిన టోల్ ప్లాజాకు పాకాల మండల పరిధిలోని గాదంకి టోల్ ప్లాజాగా పేరు పెట్టడంతోనే వివాదాలకు కేంద్ర భింధువుగా నిలించింది. టోల్ ప్లాజాలో ఒకరిద్దరు మినహా పనిచేసే వారంతా బయటి రాష్ట్రాల వ్యక్తులు కావడంతో మద ్యం సేవించి విధులు నిర్వహిస్తూ ప్రయాణికులతో ఘర్షణ పడటం నిత్యకృత్యమవుతున్నా పోలీసులను ఆశ్రయిచేందుకు బాధితులు భయపడుతున్నారు. దూర ప్రాంతాల నుండి తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చి ఇక్కడ పోలీస్ స్టేషన్‌కు వెళ్ళడం ఇబ్బందులు ఎదుర్కోవడం ఎందుకని మౌనంగా తిరుగు ప్రయాణమ వుతున్నారు. కనీసం ఇక్కడి క్రింది స్థాయి పోలీసులు, మీడియా, గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఏ ఒక్కరినీ లెక్కచేయని టోల్ ప్లాజా సిబ్బంది ఆగడాలను అడ్డుకోవడంలో పోలీసులు సైతం విఫలమై నట్లు వాపోతున్నారు. టోల్ ప్లాజా బాధితుల ఆవేదన మేరకు.. తిరుమల శ్రీవారి దర్శనం ముగించుకుని గురువారం రాత్రి తిరుగు ప్రయాణమైన తమిళ ప్రయాణికులకు టోల్ ప్లాజా వద్ద ఫాస్ట్ ట్యాగ్ చెల్లింపుల విషయంలో చోటు చేసుకున్న వివాదంతో టోల్ సిబ్బంది భౌతికదాడులకు పాల్పడటంతో పాటు గదిలో వేసుకుని చెప్పులతో కొట్టడం వారి బరితెగింపును తెలియజేస్తున్నది. అయితే ఇంతా జరిగినా టోల్ ప్లాజా సిబ్బంది పలుకుబడి ముందు కనీసం బాధితుల ఫిర్యాదును తీసుకోని పోలీసులు ముద్దాయిల వలే స్టేషన్‌లో కూర్చోబెట్టడం విమర్శలకు దారితీసింది. టోల్ ప్లాజా సిబ్బందిలో ఒకరు తలకు బలమైన కట్టు కట్టుకుని రావడంతో శ్రీవారి భక్తులు ముద్దాయిల య్యారు. వాస్తవానికి ఇరు వర్గాలను వైద్య పరీక్షలకు పంపాల్సిన పోలీసులు మరి బాధితులను స్టేషన్‌లో కూర్చోబెట్టడం ఏమిటనే ప్రశ్నతలెత్తుతున్నది. భౌతికదాడులకు సంబంధించి బాధితులు టోల్ ప్లాజా వద్ద గల సిసి పుటేజీలను పరిశీలిస్తే వాస్తవాలు వెలుగచూడగలవని అంటున్నారు. ఎస్ఐ హిమబింధు కేసు విచారణ చేపట్టారు. టోల్ ప్లాజా సిబ్బంది ఆగడాలపై ఇకనైనా చర్యలు తీసుకోవాలని సర్వత్రా కోరుతున్నారు.

## పోలీసు కుటుంబాల సంక్షేమానికి పక్కా చర్యలు

**-అడ్మిన్ అడిషనల్ ఎస్పీ జగదీష్**

చిత్తూరు, అక్టోబర్7 ప్రభాతవార్త: పోలీసు కుటుంబ సభ్యుల సమస్యలను పరిష్కరించటానికి పోలీసు యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని అడ్మిన్ అడిషనల్ ఎస్పీ జగదీష్ తెలిపారు. పోలీసు అధికారుల సంక్షేమ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీసులు కార్యాలయంలో శుక్రవారం విధి నిర్వహణలో మృతి చెందిన పోలీసు వారి కుటుంబ సభ్యులతో ఆయన సమావేశం కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పోలీసులు అధికారులు, సిబ్బంది సంక్షేమం కోసం పోలీసు యంత్రాంగం పక్కా చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. అలాగే పోలీసు శాఖ ద్వారా అందవలసిన అన్ని రకాల ప్రయోజనాలను సకాలంలో వారికి అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా కొంత మంది మృతి చెందిన వారి కుటుంబ సభ్యులలో కొంత మంది వారికి రావలసిన ఎక్స్‌గ్రేషియా, పెన్షన్, భద్రత, ఎపి జిఎల్ఐ, ఇన్సూరెన్స్, విడోఫన్డ్, జిపిఎఫ్ తదితరాలపై ఆరాతీశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు కార్యాలయం ఆడ్మినిస్టేటివ్ అధికారి కే.ఎం.వి మోహన్‌రావు.ఎ.ఎ.ఓ దస్తగిరి, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు ఉదయ్‌కుమార్ తదితరులు హాజరైయారు.

# ఎర్రచందనం దొంగలకు రిమాండ్

**-రూ. 12.50 లక్షల సొత్తు**



చౌడేపల్లి, అక్టోబర్ 7 ప్రభాతవార్త : ఎర్రచందనం దొంగలను రిమాండుకు తరలించినట్లు పుంగనూరు రూరల్ సిఐ మదుసూధన్‌రెడ్డి తెలిపారు. ఆయన కథనం మేరకు...మండలంలోని పంచాయతీ కేంద్రం 29.చింతమాకులపల్లికి చెందిన రెడ్డివారి భాస్కర్‌రెడ్డి పొలంలో 2ఎర్రచందనం చెట్లను గుర్తు తెలియని వ్యక్తులు కోసుకొని వెళ్ళారని ఫిర్యాదు చేసాడు. ఈనెల 6న ఎస్ఐ రవికుమార్ కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు ప్రారంభించారు. ఈనెల 7న అదే పంచాయతీ బయపల్లి రామచంద్రారెడ్డి మామిడితోటలో అప్పటికే దొంగలించ బడ్డ ఎర్రచందనం దుంగల బెరడు తీస్తున్నారని వచ్చిన సమాచారం మేరకు వెళ్ళి దాడి చేసారు. బయపల్లి రామచంద్రారెడ్డి, శశిధర్, నాగభూషణం, గంగాధర్, పుంగనూరు మండలం ఆరడిగుంట పంచాయతీ అలజనేరు కళ్యాణ్ కుమార్, సోమల మండలం పెద్దవుప్పరపల్లి నాగరాజులు ఎర్రచందనం దుంగల బెరడు తీస్తూ పట్టుబడ్డారనీ, ఆ దుంగలు రెడ్డివారి భాస్కర్‌రెడ్డి పొలంలోని ఎర్రచందనంగా గుర్తించామన్నారు. వెంటనే వారిని అరెస్టు చేసి, వారి నుంచి రూ. 12,51,129 లు విలువ చేయు 341కిలోల ఎర్రచందనాన్ని స్వాధీన పరచుకొని, నిందితులను పుంగనూరు కోర్టులో హాజరు పరచగా వారిని న్యాయమూర్తి రిమాండ్‌కు ఆదేశించినట్లు సిఐ వివరించారు. కాగా కేసును ఒక్క రోజులోనే చేధించిన ఎస్ఐ రవికుమార్, కానిస్టేబుళ్ళను సిఐ మదుసూధన్‌రెడ్డి అభినందించారు.





తిరుమలలో శుక్రవారం రాత్రి అనూహ్య పెరిగిన భక్తుల రద్దీతో గోగర్భం వద్ద క్యూలైన్ తనిఖీ చేస్తూ, భక్తుల సౌకర్యాలపై ఆరా తీస్తున్న ఇ.ఓ ధర్మారెడ్డి, సి.వి.ఎస్.ఓ నరసింహా కిశోర్, ఏ ఎస్పీ మునిరామయ్య తదితరులు

ప్రభాతవార్త - తిరుమల

# గడప గడపకు... ఎమ్మెల్యే



**సత్యవేడు,అక్టోబర్ 7 ప్రభాతవార్త :** గడపగడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రమైన సత్యవేడు మండలంలోని పుదుకుప్పం పంచాయితీ పరిధిలో ఎంపీటీసీ శరవణ, మదనంజేరి సర్పంచ్ బాలాజీ అధ్యక్షతన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఆధ్వర్యంలో జరిగిన గడపగడపకు కార్యక్రమానికి జిల్లాజడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యుడు కోనేటి సుమన్, జడ్పీటీసీ విజయలక్ష్మి, ఎంపీపీ ప్రతిమ ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం, అభివృద్ధి అజెండాగా ఎన్నికల మ్యానిఫెస్టో అమలు కొరకు శ్రమిస్తున్న నిత్య శ్రామికుడు మన రాష్ట్రముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని ఆయన చేస్తున్న సంక్షేమ పథకాలు అమలును కొనియాడారు. అనంతరం జిల్లాజడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యుడు సుమన్ మాట్లాడుతూ పంచాయితీల్లో సమస్యలు ఏమైనా ఉంటే మొదటగా స్థానిక ప్రజాప్రతినిధులకు తెల్పి పరిష్కరించుకోవచ్చునన్నారు. సమస్యపరిష్కారం కానప్పుడు మాత్రమే ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావాలన్నారు. అంతకు ముందు ఎమ్మెల్యేకు తమ గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించా లంటూ ఎకరువు పెట్టారు. ఈకార్యక్రమంలో సత్యవేడు ఎంపీడీవో విజయకుమారి, హౌసింగ్ ఏఈ వెంకటసుబ్బయ్య, రెవెన్యూ డీటి రవిచంద్రబాబు, ఎంఈవో రవి, ఎపీవో భాస్కరయ్య, ఏపియం స్వర్ణ లత, ఇరిగేషన్ ఏఈ బాబు, పలువురు రెవెన్యూ అధికా రులు, సర్పంచ్‌లు రవిరెడ్డి, రూబెన్,గోవిందస్వామి, వైకాపా మండలాధ్యక్షు డుసుశీల్‌కుమార్‌రెడ్డి, నాయకులుఏవియంమునిశేఖర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, డిల్లీబాబు యాదవ్, శ్యామ్‌ప్రసాద్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం సమస్యల సాధనకు వారధి

**వెదురుకుప్పం, అక్టోబర్ 7 ప్రభాతవార్త :**



సమాచార హక్కు చట్టం సమస్యల పరిష్కారంకు చక్కటి వారధని, ప్రజలకు చట్టం పై అవగాహన అవసరమని ఆర్టీఐ ఏఎస్ రాష్ట్ర అధ్యక్షులు కె.షణ్ముగం పేర్కొ న్నారు. సమాచార హక్కు చట్టం వారోత్స వాలను పురస్కరించుకుని మండల కేం ద్రంలో శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహిం చి, కూడలిలోని అంబేద్కర్ విగ్రహంకు పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు.అనంతరం తహశీల్దార్ పుల్లా రెడ్డి, ఎంపిడివో సుధాకర్‌రావు, ఎస్ఐగోపిలను దుశాలువతో శాన్మించారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు బండి పట్టాభి రెడ్డి, జాతీయ బోర్డు డైరెక్టర్ ఎస్‌హెచ్ రాంప్రకాష్, మునికృష్ణ, బాలసుబ్రమణ్యం, ఢిల్లీ బాబు, రమేష్, జైకుమార్, చంద్రబాబు, గోవిందస్వామి, మండల మహిళా అధ్యక్షులు శ్రీదేవి, సభ్యులు శీనయ్య, గోవిందస్వామి, చిన్నప్ప, చిన్నబ్బ, మల్లయ్య, క్రాంతి కేశవ రెడ్డి, సురేష్, సుబ్రమణ్యం, వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఉపాధ్యాయుడు మృతి!

**వెదురుకుప్పం, అక్టోబర్ 7 ప్రభాతవార్త :** అనారోగ్యంతో ఉపాధ్యాయులు ఆనందరావు (50) మృతి చెందిన్నట్లు సహచర ఉపాధ్యాయులు శుక్రవారం తెలిపారు. ఆనందరావు మండలంలోని మాంబేడు పంచాయతీ పరిధిలోని ఆర్‌కెయం.పురంగ్రామంకు చెందనవారు. ఆయన మండలంలోని పాతగుంట పంచాయితీ పరిధిలోని బందార్లపల్లె ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందిన్నట్లు చెప్పారు. ఆయన మృతికి మండలంలోని పలువురు ఉపాధ్యాయులు నివాళి అర్పించారు.

## రైతులకు వారధులుగా వాలంటీర్లు మెలగాలి : ఎంపిపి



**చౌడేపల్లి, అక్టోబర్ 7 ప్రభాతవార్త :** ఆర్‌బికే వాలంటీర్లు రైతులకు ప్రభుత్వానికి వారధులుగా మెలగాలని ఎంపిపి గాజుల రామ్మూర్తి అన్నారు. స్థానిక ఆర్‌బికే కేంద్రంలో వాలంటీర్లకు శిక్షణా తరగతులను నిర్వహించారు. మండల వ్యవసాయాధికారిణి జ్యోతమ్మ, 14ఆర్‌బికేలకు చెందిన వాలంటీర్లు పాల్గొన్నారు.

## నాడు -నేడు పనులను వేగవంతం చేయాలి

**కుప్పంరూరల్, అక్టోబర్ 7 ప్రభాతవార్త :**



మండలంలో జరుగుతున్న నాడు - నేడు పనులను వేగవంతం చేయాలని జిల్లా కో ఆర్డినేటర్ అజయ్‌కుమార్‌రెడ్డి సూచించారు. శుక్రవారం మండల కార్యాలయంలో నాడు -నేడు పనులపై సిఆర్‌పిలతో సమీక్షించారు. రెండో విడతలో చేపట్టిన పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాలన్నారు. అనంత రం పాఠశాలల వారీగా పనుల పురోగతిపై అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంఇఒ మహబూబ్ బాషా పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## తప్పిపోయిన చిన్నారిని అప్పగించిన పోలీసులు

**పలమనేరు,అక్టోబర్ 7 ప్రభాతవార్త:** తప్పిపోయిన చిన్నారిని గంటల వివధిలో పలమనేరు పోలీసులు తల్లిదండ్రులకు అప్పగించి స్థానికుల ప్రశంసలను పలమనేరు పోలీసులు పొందారు.శుక్రవారం పట్టణంలోని బస్టాండ్ వద్ద ఓ వృద్దురాలు ఓ 5 సంవత్సరాల చిన్నారిని తీసుకువెళ్లుతుండగా అక్కడ విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ శంకర్ ఆమెను ప్రశ్నించగా ఈ చిన్నారి రోడ్డపై ఒంటరిగా ఉండడం గమనించినట్లు తెలపడంతో కానిస్టేబుల్ ఆ చిన్నారిని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లడం జరిగింది.గంటల వివధిలో చిన్నారిని తల్లిదండ్రులకు అప్పగించడంతో స్థానికులు ప్రశంసల వర్షం కురిపించారు.

## ఖాళీ ఆయినా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ పదవి

**చిత్తూరు,అక్టోబర్ 7 ప్రభాతవార్త:** జిల్లా విద్యాశాఖ పరిధిలో విధులు నిర్వర్తించే జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ కుర్చీ ఖాళీ అయింది. జిల్లా ఓపన్ స్కూల్ కోఆర్డినేటర్‌గా విధులు నిర్వహిస్తున్న సి.వరప్రసాద్‌రెడ్డిని కెవిపల్లి మండలం జి.కొత్తపల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ తెలుగు ఉపాధ్యాయుడిగా బదిలీ చేస్తు జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీరామ్ పురుషోత్తం ఉత్తర్వులు జారీచేశారు.జిల్లా ఓపన్ స్కూల్ కోఆర్డినేటర్ ఆసక్తి చూపే ఉపాధ్యాయులకు విద్యాశాఖ కమీషన్ 3 సంవత్సరాల పాటు అవకాశం కల్పిస్తుంది.ఈ మేరకు 3 సంవత్సరాల పదవీకాలం పూర్తికావడంతో వరప్రసాద్‌రెడ్డిని ఇది వరకు విధులు నిర్వహిస్తున్న పాఠశాలకు బదిలీ చేశారు.

## బాధితులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు



**పుంగనూరు రూరల్, అక్టోబరు 7 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మండలంలోని మార్లపల్లికుచెందిన మధుకు రూ.24వేల చెక్కును ఎంపిపి భాస్కరెడ్డి,మంత్రి పిఏ చంద్రహాస్,వైకపా రాష్ట్ర కార్యదర్శి చంద్రారెడ్డియాదవ్‌లు శుక్రవారం అందచేశారు.ఈసందర భంగా ఎంపిపి భాస్కరరెడ్డి మాట్లాడుతూ మంత్రి పెద్దిరెడ్డి సహకారంతో ఇప్పటికే అనేక మందికి సిఎం సహాయ నిధి నుంచి సాయాలందాయన్నారు. ప్రజల ఆర్థిక స్థితిగతులు మెరుగుపరచడంతో పాటూ అనేకమందికి వైద్యసహాయం కింద సిఎం రిలీఫ్ ఫండ్ అందచేయడం ముదావహమన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ,నాయకులు,సర్పంచ్‌లు,ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## మెడికల్ సీటు సాధించిన నిఖితకు అభినందనలు

**పుంగనూరురూరల్, అక్టోబరు 7 ప్రభాతవార్త :**



పట్టణానికి చెందిన విద్యార్థిని నిఖిత ఇటీవల వెలువడి మెడికల్ ఫలితాలలో వైజాగ్ ఆంధ్రమెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీటుసాధించడం ఆమె ప్రతిభతో పాటూ ఆమెకృషి, తల్లితండ్రుల ప్రోత్సాహానికి నిదర్శనమని భరోసా ఫౌండేషన్ అధ్యక్షుడు ప్రకాష్ అన్నారు. ఈమేరకు శు క్రవారం విద్యార్థిని ఇంటికి వెళ్లి ఆమెను సంఘ సభ్యులు అభినందించారు. కార్యక్రమంలో కార్యదర్శి నవ్య,సహకార్యదర్శులు శ్రీనివాసమొదలి,టీచర్ మనోహర్,గౌరవ సలహాదారులు విబి సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంకే గడప గడపకు : ఎమ్మెల్సీ

**కుప్పంరూరల్, అక్టోబర్ 7 ప్రభాతవార్త :** ప్రజా సమస్యల పరిష్కారంకే గడప గడపకు మీ ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చిత్తూరు ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు భరత్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని మల్లానూరు పంచాయతీలో గడపగడపకు మీ ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటి వద్దకు వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ నవరత్నాలు పథకాల్లో తప్పక లబ్ధి



కలిగిస్తామన్నారు. మూడేళ్ల పాలనలో సిఎం జగనన్న కుప్పం ప్రజలకు 1143కోట్లు వివిధ పథకాల రూపంలో అందించారన్నారు.

కార్యక్రమంలో మండల కన్వీనర్ హెచ్ఎం మురుగేష్, ఎంపిపి అశ్విని మురుగేష్, జడ్పీటిసి ఎడిఎస్ శరవణ, రాష్ట్ర వన్నియకులక్షత్రియ కార్పోరేషన్ ఛైర్మన్ వనిత శ్రీను,వైస్ ఎంపిపి షౌకత్ అలీ,పిఎసిఎస్ ఛైర్మన్ తిమ్మోజి గౌడు, మాజీ సర్పంచ్ సుందరరాజులు, జివి రమేష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

సూళ్లూరుపేట,కోట,వెంకటగిరి ,బాలాయపల్లి దొరవారిసత్రం,

## జగనన్నా.. ఇవేమి రోడ్లన్నా..!



**కోట, అక్టోబర్ 7 ప్రభాతవార్త :** గత రెండురోజులుగా కురిసిన ఓ మోస్తరు వర్షాలకు కోటరోడ్లుజలమయంగామారాయి.కోటలోని నల్లపరెడ్డి గోపాల్‌రెడ్డి విగ్రహం వద్ద సగం రోడ్డు వరకు వర్షపు నీరు నిలిచిపోవడంతో వాహన చోదకులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. జగనన్నా ఇవేమి రోడ్లంటూ వాహన చోదకులు సెటైర్లు వేస్తున్నారు.

## ఎంఎల్‌సీ అభ్యర్ధి శ్యాంప్రసాద్‌రెడ్డిని ఆదరించండి

**కోట, అక్టోబర్ 7 ప్రభాతవార్త :** తూర్పురాయలసీమ పట్టభద్రుల ఎంఎల్‌సీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డిని ఆదరించి ఆశీర్వదించాలని కోట మండలం సిద్దవరం సొసైటీ ఛైర్మన్ పాదర్తి రాధాకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ఆయన శుక్రవారం కోటలో విలేఖరులతో మాట్లాడుతూ అక్టోబర్ 1 నుంచి నవంబర్ 7వ తేదీ వరకు ఆయా గ్రామాల్లో ఓటర్లను చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. పాస్‌పోస్టు సైజు ఫొటో, డిగ్రీ మార్కులిస్ట్, ఆధార్‌కార్డు, ఫారం18 డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.

## కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం.. ప్రమాదాలకు నిలయం

**కోట, అక్టోబర్ 7 ప్రభాతవార్త :** జీడీ రోడ్డును 17 కోట్ల రూపాయలతో నిర్మించారు. కానీ కోట క్రాస్‌రోడ్డు వద్ద డివైడర్లను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయకుండానే వదిలేయడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. గురువారం రాత్రి కూడా ఓ కారు డివైడర్‌ను ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఇలా అసంపూర్తిగా డివైడర్ పనులను వదిలేయడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనచోదకులు ఆరోపిస్తున్నారు. ఆర్‌అండ్‌బీ అధికారులు నిద్రపోతున్నారాఅని వాహనచోదకులు ప్రశ్నిస్తున్నారు. ప్రమాదాలు జరిగితే గాని స్పందించని అధికారులు ఇకనైనా జోక్యం చేసుకొని డివైడర్‌ను పూర్తిస్థాయిలో పూర్తి చేయాలని వాహనచోదకులు సూచిస్తున్నారు.

## మోమిడి గ్రామంలో ఉచిత వైద్యశిబిరం

**చిల్లకూరు అక్టోబర్ 7 ప్రభాతవార్త :**



మండలంలోని మోమిడి గ్రామంలో శుక్రవారం మెడికవర్,క్యాన్సర్ ఇన్స్టూట్ నెల్లూరు వారు ఉచిత వైద్యశిబిరాన్ని గ్రామ సచివాలయం వద్ద వైస్ ఎంపిపి వేమారెడ్డి కుమార్‌స్వామి రెడ్డి ఆద్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది.షుమారు 60 మంది రోగులకు వివిధ రకాల వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది.వైద్యులు చంద్రశేకర్,మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లు కృష్ణా,నరేష్ , ప్రసన్నకుమార్, సర్పంచ్ ఈదూరు లావణ్య,పంచాయితీ కార్యదర్శిలు రమాదేవి,అశోక్ తదితరులు పాల్గోన్నారు.

## కలిసికట్టుగా టీడీపీ బలోపేతానికి కృషి



**చిట్టమూరు, అక్టోబర్ 7 ప్రభాతవార్త :** చిట్టమూరు మండలంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ నాయకత్వంలో కృషి చేస్తామని ఆ పార్టీ మండల కన్వీనర్ కిషోర్‌నాయుడు అన్నారు. శుక్రవారం కిషోర్‌నాయుడు జన్మదినం సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు ఆయన్ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ జడ్పీటీసీ, మండల ప్రధాన కార్యదర్శి గుంపర్ల చిన్నారావు, పార్లమెంట్ మహిళా కార్యదర్శి దువ్వూరు భారతి, పార్లమెంట్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఎర్రబోతు సుబ్రహ్మణ్యం, బీసీసెల్ అధ్యక్షులు చెంచురామాచారి, నియోజకవర్గ యువత కార్యదర్శి శ్రావణ్‌కుమార్, నియోజకవర్గ ఎస్సీ సెల్ కార్యదర్శి అంకయ్య, తాడిమేడు గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకటరత్నం తదితరులు ఉన్నారు.

## భక్తిశ్రద్ధలతో గ్రామ పొంగళ్లు

**ఓజిలి, అక్టోబరు 7 ప్రభాతవార్త:** ఓజిలి మండలంలోని బట్ల కనుపూరు గ్రామంలో భక్తిశ్రద్ధలతో గ్రామదేవత యావలమ్మ తల్లికి ఆ గ్రామ మహిళలు శుక్రవారం పొంగళ్లు పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రముఖ పారిశ్రామికవేత్త, గున్నం సేవా ట్రస్టు చైర్మన్ గున్నంరెడ్డి మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో భక్తులు, అత్యంత భక్తిశ్రద్ధలతో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షంలోనూ... గడప గడపకు

## - తడ పల్లెల్లో పర్యటించిన ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

**తడ, అక్టోబర్ 7 ప్రభాతవార్త :** ఒకవైపు వర్షం కురుస్తున్నప్పటికీ గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. తడ మండలం తడకండ్రిగ పంచాయతీ పరిధిలోని అనపగుంట తదితర గ్రామాల్లో శుక్రవారం సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య గడప గడపకు వెళ్లి ప్రభుత్వ పథకాలు ప్రచారం చేశారు. గ్రామాల్లో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వర్షం కురుస్తున్న కారణంగా అక్కడి సమస్యలు కూడా స్పష్టంగా కనిపించాయి. మురికినీటి కాలువలు లేకపోవడంతో, గ్రామీణ రోడ్లు చిత్తుచిత్తుగా ఉండటం గమనించారు. ఈ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేను పలువురు కోరగా, ఆయన



అధికారులతో చర్చించారు. పులికాట్ సరస్సు, కరిపేటి కాలువలకు సమీపంలో ఉన్న లోతట్టు ప్రాంతాలు కావడంతో వర్షం సమయాన ఈ గ్రామాలు చిత్తడిగా మారుతున్నాయి. సమస్యలు తెలుసుకొని ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల్లో ప్రభుత్వం ఎప్పుడూ వెనకడుగు వేసేది లేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు కొళవి రఘురెడ్డి, సర్పంచ్ జయప్రద, ఉపసర్పంచ్ ఆఫ్రిది, పార్టీ నాయకులు మారంరెడ్డి వెంకటకృష్ణారెడ్డి, ఉచ్చూరు మునుస్వామిరెడ్డి, తడ రాజకుమార్, ముత్తం శ్రీనివాసులు, కొమ్మల శేఖర్ బాబు, తిరుమూరు రవిరెడ్డి, సుబ్బారావు, మణి, వరాల బాబు, మహేశ్వర్, నాగరాజారెడ్డిలతో పాటు తహశీల్దార్ రామయ్య, ఎంపీడీవో మురళీకృష్ణ, హౌసింగ్ ఏఈ సత్యనారాయణ, విద్యుత్ ఏఈ మురళీ, పీఆర్ ఏఈ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలకు అప్రమత్తంగా ఉండాలి : తహసీల్దార్

**ఓజిలి, అక్టోబరు 7 ప్రభాతవార్త:**



ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఓజిలి మండలం తహసీల్దార్ డి.లాజరస్ సూచించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ భారీ వర్షాలు ఉండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.మరో మూడు రోజులు వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణశాఖ చెబుతున్నారు. ఈ క్రమంలోయంత్రాంగంఅంతాఅందుబాటులోఉంటూప్రజలకుభరోసా కల్పించాలన్నారు.

## రేపు తిరుమణ్ణామలైకు బస్సుఏర్పాటు

**పుంగనూరు రూరల్, అక్టోబరు 7 ప్రభాతవార్త :** పౌర్ణమిరోజున తిరువణ్ణామలై గిరిప్రదక్షణకు వెళ్ళేభక్తులకు మంత్రి పెద్దిరెడ్డి సూచలనతో ప్రత్యేక బస్సుసదుపాయాన్ని కల్పించినట్లు డిపోమేనేజర్ కె.సుధాకర్ తెలిపారు. ఈమేరకు ఆదివారం మధ్యాహ్నం ఒంటిగంటకు ఆర్టీసిబస్టాండనుంచి బస్సు బయలుదేరి వేలూరు మీదుగా సాయంత్రం 5.30గంటలకు తిరువణ్ణామలై చేరుతుందన్నారు. అక్కడ నుంచి రాత్రి ఒంటి గంటకు బయలుదేరి తెల్లవారుజామున ఐదుగంటలకుపుంగనూరు చేరుతుందన్నారు. ప్రజలు ఈఅవకాశాన్ని ఉపయోగించుకోవాలని వివరించారు.

## గణనాధుని సన్నిధిలో కర్నాటక హైకోర్టు జడ్జి



**కాణిపాకం, అక్టోబర్ 7 ప్రభాతవార్త:** కర్నాటక రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ శివశంకరగౌడ శుక్రవారం కుటుంబసమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. వారి వెంట సూపరెండెంట్ కోదండపాణి,రవి, స్థానిక ఎస్సై మనోహర్, ప్రోటోకాల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**వరసిద్దుని దర్శించుకున్న తెలంగాణా ప్రభుత్వ చీఫ్ విప్:** తెలంగాణా ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ శుక్రవారం కుటుంబసమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. వారి వెంట సూపరెండెంట్ కోదండపాణి,రవి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## దళితులకు ఇంటి స్థలాలు ఇప్పించండి : సీపీఎం

**కేవీబీ పురం, అక్టోబరు 7 ప్రభాతవార్త:** కేవీబీ పురం మండలంలోని కొత్తూరు దళితులకు ఇంటి స్థలాలు ఇప్పించాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఆ పార్టీ మండల కార్యదర్శి నాగరాజు, మహిళా మండలి అధ్యక్షరాలు వరలక్ష్మి ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ ద్వారకానాథ్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. దళితులకు ఇంటి స్థలాలు ఇప్పించాలని తహసీల్దార్‌ని కోరారు. కమలమ్మ, వంశీ, వెంకటయ్య వినతిపత్రం సమర్పించిన వారిలో ఉన్నారు.

## అంటువ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా వుండాలి



**తవణంపల్లె, అక్టోబర్ 7 ప్రభాతవార్త:** వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా వుండాలని జిల్లా మలేరియా అధికారి ఎల్.శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం మండలంలోని అరగొండ మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాలలో వైద్యసిబ్బందితో కలసి పర్యటించారు. ఈసందర్భంగా గ్రామాలలో ఇంటి వద్ద నీటి నిల్వలు లేకుండా లార్వా ఉత్పత్తులు జరుగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలకు వివరించారు. ఈకార్యక్రమంలో వైద్యసిబ్బంది రాజశేఖర్, సుబ్రమణ్యంరెడ్డి, పంచాయతీ కార్యదర్శి మహేష్, సర్పంచ్ మల్లుదొరై ప్రశాంత్‌కుమార్, పంచాయతీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సామాన్య భక్తులకు ఇబ్బందులు కల్గిస్తే సహించేది లేదు

-టీడీపీ నాయకుల హెచ్చరిక

**కాణిపాకం, అక్టోబర్ 7 ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానంలో సమాన్య భక్తులకు ఇబ్బంది కలిగించే విధంగా టిక్కెట్ ధరలను ఉపసంహరించుకోకపోతే సహించేది లేదని టీడీపీ నాయకులు హెచ్చరించారు. శుక్రవారం రాష్ట్ర టీడీపీ అధికార ప్రతినిధి పి.సప్తగిరి ప్రసాద్, ఆలయ మాజీ ఛైర్మన్ మణినాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయాదవ్ తదితరులు మాట్లాడుతూ ఎంతో ప్రాశస్త్యం కలిగిన కాణిపాకం ఆలయ అభివృద్ధిలో ఉభయదారులు, పరిసర గ్రామస్థుల పాత్ర ఎంతో వుందని తెలిపారు. ఆలయానికి రెగ్యులర్ ఈఓను నియమించాలని వారు డిమాండు చేశారు. ఈమేరకు ఆలయ ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈవిలేకరుల సమావేశంలో మాజీ జెడ్పీటీసీలు వెంకటేశ్వర చౌదరి, ఎం.లత, నాయకులు మధుసూదన్‌రావు, దిలీప్‌నాయుడు, కుట్టి, నటరాజ, చిన్నిలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణమందిరంలో అర్ధరాత్రి హుండీ చోరీ!




**శ్రీకాళహస్తి, అక్టోబర్ 7 ప్రభాతవార్త :**
పట్టణంలోని చెంచులక్ష్మి కాలనీ సమీపంలో ఉన్న శ్రీకృష్ణమందిరంలోవెలసిన ఆలయంలో గురువారం అర్ధరాత్రి ఇద్దరు దుండగులు ఆలయం తలుపులు పగులగొట్టి లోపల ఉన్న హుండీని చోరీ చేసి తీసుకెళ్ళినట్లు టుటౌన్ సిఐ భాస్కర్‌నాయక్, ఎస్ఐ మహేష్‌లు తెలిపారు. కృష్ణాష్టమి సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించి సంబరాలు చేసుకున్నారు. దీంతో భక్తులు సమర్పించిన కానుకలను కూడా ఆలయంలో ఏర్పాటు చేసిన హుండీలో సమర్పించారు. గురువారం అర్ధరాత్రి ఇద్దరు దుండగులు ఆలయంలోపలికి ప్రవేశించి ఆలయానికి సెక్యూరిటీగా ఉన్న వ్యక్తి గదిలో నిద్రిస్తుండగా బయటతాళం వేసి ఆలయం తలుపులు పగులగొట్టి లోపలికి చొరబడ్డారు హుండీలో సుమారు రూ.50వేలు నగదు ఉన్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. దీంతో విషయం తెలుసుకున్న కొందరు వెంటనే ఆలయ కమిటీ సభ్యులుకు తెలపడంతో వెంటనే వారు హుటాహుటిన అక్కడకు చేరుకుని స్థానిక టుటౌన్ పోలీసులుకు తెలియజేయడంతో పాటు 100కు ఫోన్‌చేశారు. దీంతో వెంటనే స్పందించిన పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. శుక్రవారం ఉదయం క్లూస్‌టీం ఆలయంలో వేలిముద్రలు సేకరించారు. ఆలయ కమిటీ సభ్యుల పిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తుచేస్తున్నట్లు తెలిపారు. సిసి కెమెరాల్లో రికార్డయిన దృశ్యాల్లో మనుషులు స్పష్టంగా కనిపించడం లేదని స్పష్టంగా వీడియోలు కనిపించే కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

## శ్రీకాళహస్తీశ్వరాలయానికి తిరుగు పయనం

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 7 ప్రభాతవార్త :**
ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీల్లో శ్రీకాళహస్తీశ్వరాలయానికి చెందిన పాతిక మంది ఉద్యోగులు శ్రీశైలంకు బదిలి చేసారు.గతంలో ఎన్నడూ లేని విధంగా ఇక్కడ పని చేస్తున్న అందరు ఉద్యోగులను బదిలి చేసారు. అయితే ఇందులో పలువురు ఆరోగ్య రీత్యా సమస్య కల్గిన వారు ఉన్నారు.కానీ సిఫార్సులకు అవకాశం లేకుండా అందరిని బదిలి చేసారు. అయితే తరువాత ఇక్కడ పరిపాలనా దృష్ట్యా కొందరిని తిరిగి శ్రీకాళహస్తీశ్వరాలయానికి పంపాలని స్థానిక శాసనసభ్యుడు కూడా దేవస్థానం ఇఓ ద్వారా ప్రతిపాదించారు. అయితే ప్రస్తుతం జూనియర్ అసిస్టెంట్ హరిబాబు యాదవ్‌ను తిరిగి ఇక్కడకు పంపారు. శుక్రవారం హరిబాబు విధుల్లో చేరారు. గతంలో హరియాదవ్ టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌గా పిఆర్ఓగా సమర్థవంతంగా పని చేసారు. ప్రస్తుతం ఇక్కడకు వచ్చిన హరిబాబుకు ఏ బాధ్యతలు అప్పగిస్తారో వేచి చూడాలి.

## వర్షంలోనూ తగ్గని భక్త జనం

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 7 ప్రభాతవార్త :**
శ్రీకాళహస్తీశ్వరాలయానికి ఓ వైపు కుండపోత వర్షం కురుస్తున్నా భక్తుల తాకిడి తగ్గటం లేదు. రెండు రోజులుగా ఎడతెరపిలేని వర్షం కురుస్తుంది.శుక్రవారం సాయంత్రం అందిన సమాచారం మేరకు 17వేల మంది స్వామి అమ్మవార్ల దర్శనానికి వచ్చారు.తిరుమలేశుని దర్శనానికి వచ్చిన జనం అక్కడ దర్శనానికి రెండు రోజులు పడుతున్నందువల్ల భక్తులు ఇక్కడకు వస్తున్నారు. సాధారణంగా శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి తమిళనాడు,కర్నాటకల నుంచి భక్తులు విశేష సంఖ్యలో వస్తున్నారు.శుక్ర,శని, ఆది,సోమవారాల్లో భక్తులు తాకిడి ఉంటుంది. ఆలయం పై కప్పు ఉరుస్తుంది, దీనికి ఇప్పటికి ఎన్నోమార్లు మరమ్మతులు చేసినా,ఉరుపు ఆగటం లేదు. కాస్త నిర్లక్ష్యం చేస్తే కాలు జారి పడతారు.దీని మరమ్మతులకు ఐఐటి నిపుణులను రప్పించుటకు ప్రయత్నిస్తున్నారు.

***దర్శనానికి పోటేత్తిన జనం:*** శ్రీకాళహస్తీశ్వరాలయానికి శనివారం రూ.200 దర్శనం టిక్కెట్లుతో 321 మంది, రూ.50ల దర్శనం టిక్కెట్టులో 1101 మంది రాహుకేతుదోష నివారణ పూజలకు సంబంధించి రూ.500లు టిక్కెట్లు 1457 మంది, రూ.750టిక్కెట్లతో 465, రూ.1500 టిక్కెట్లు కొనుగోలు చేసిన 106 మంది భక్తులు రూ.2500ల టిక్కెట్లు కొనుగోలు చేసి 120 మంది, రూ.5వేల టిక్కెట్లు 31 కొనుగోలు చేసి పూజలు జరిపించుకున్నారు. కాగా అభిషేకాలు 57 శనీశ్వరాభిషేకాలు,మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 20 జరిగినట్లు సమాచారం అందించారు.

## జీవిత బీమా సంస్థ ఏజెంట్ల నిరసనలు

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 7 ప్రభాతవార్త :**



జీవిత బీమా సంస్థలోని ఏజెంట్లు భారీ ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని శుక్రవారం భోజన విరామసమయంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పాలసీదారులకు మరియు ఏజెంట్ల యొక్క న్యాయమైన డిమాండ్ల సాధన కోసం తప్పనిసరి పరిస్థితుల్లో దేశంలోని అన్ని ఏజెంట్ల యూనియన్‌లు ఒకే తాటిపైమీదకు వచ్చి సెంట్రల్ జెఏసిగా ఏర్పడి ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా పాలసీదారులకు పాలసీలపై ఇచ్చే బోనస్‌రేట్లు పెంచడం, పాలసీదారునికి పాలసీలపై విధించే జీఎస్టీని రద్దుచేయడం, పాలసీదారులకు పాలసీరుణాలు వడ్డీ తగ్గించడం, ఏజెంట్లకు గ్రూప్ ఇన్సూరెన్స్ పెంచడం, ఏజెంట్లు అందరికి మెడిక్లెయిమ్‌ను వర్తింపచేయడం, ఏజెంట్ల టర్మ్ ఇన్సూరెన్స్‌ను పెంచడం, ఏజెంట్లకు సెంట్రల్ స్థాయిలో ఏజెంట్ల వెల్ఫేర్ నిధిని ఏర్పాటు చేయడం, ఏజెంట్ల పిల్లల చదువులకు రుణాలు మంజూరు చేయడం తదితర తమ న్యాయమైనడిమాండ్లనుపరిష్కరించాలని లేనిపక్షంలో అంచెలంచెలుగా ధర్నాను తీవ్రతరం చేస్తామన్నారు. కార్యక్రమంలోసన్నారెడ్డి.నారాయణరెడ్డి,మేళాగారం సుబ్రమణ్యంరెడ్డి, శ్రీమన్నారాయణ, చెంగల్రాయులు, రామచంద్రయ్య,బాబురావు,రాధాకృష్ణయ్య,గోవిందరెడ్డి,గోపి,ఈశ్వర్,శ్రీనివాసులురెడ్డి, ఈశ్వరయ్య ,మునిరత్నంరెడ్డి, రాంబాబు, శివప్రసాద్, మాధవి, శ్రీనివాసులు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## నేడు విద్యుత్‌సరఫరాకు అంతరాయం

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 7 ప్రభాతవార్త :**
పట్టణంలో నేడు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని తిరుపతి రూరల్ ఈఈ వాసురెడ్డి తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్న శ్రీకాళహస్తిటౌన్, పట్టణంలోని నాలుగుమాడావీధులు, రూరల్, తొట్టంబేడు, ఏర్పేడు, బుచ్చినాయుడుకండ్రిగ మండలాల్లో విద్యుత్‌సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తులు విద్యుత్ స్తంభాలపై ఉన్న మొక్కలను తొలగించనున్నట్లు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

## బడి బయట పిల్లలపై ప్రత్యేక సర్వే

**శ్రీకాళహస్తిరూరల్, అక్టోబర్ 7 ప్రభాతవార్త :**



చదువుకునే పిల్లలు బడిలో ఉండాలని బడి బయటకాదని తిరుపతి జిల్లా సమగ్ర శిక్ష అకడమిక్ మానిటరింగ్ అధికారి శివశంకర్ మండలంలోని టిఎంవికండ్రి గ్రామంలోని ఎస్టీకాలనీ మరియు ఇతర హ్యాబిటేషన్ నందు ఓఎస్‌సి డ్రైవ్ బడిబయట పిల్లల ప్రత్యేక సర్వే నిర్వహించారు. ఇందులో భాగంగా ఎస్టీ కాలనీలో ఇద్దరు విద్యార్థులను గుర్తించి వారిని ఏపి ట్రైబల్ రెసిడెన్సియల్ స్కూల్(బాలుర)లో చేర్పించారు. ఈసందర్భంగా సమగ్ర శిక్ష అకడమిక్ మానిటరింగ్ అధికారి శివశంకర్ మాట్లాడుతూ బడిబయటపిల్లల సర్వే కార్యక్రమాన్ని చేపడుతున్నామని ప్రభుత్వం కోట్లు వెచ్చించి ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తయారు చేస్తుంటే తల్లిదండ్రులు మాత్రం తమబిడ్డలును బడికి పంపడంలోనిర్లక్ష్యంచేయడంతగదన్నారు. కార్యక్రమంలో సిఆర్‌పి ప్రదీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పాత వంతెనను బాగు చేయండి:

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 7 ప్రభాతవార్త**
శ్రీకాళహస్తి పట్టణానికి మధ్యలో పయనిస్తున్న స్వర్ణముఖి నదిపై బ్రిటిష్ పరిపాలకుల హయాంలో 'రామసేతు 'పేరుతో వంతెన నిర్మించారు.గత పాతికేళ్ళలో మూడు వంతెనలు ప్రభుత్వాలు నిర్మించారు. జలవినాయకుని ఆలయం వద్ద దేవస్థానం సౌజన్యంతో ఓ వంతెన రామసేతు పక్కనే 2009లో ఓ వంతెనను ప్రభుత్వం నిర్మించింది. అయితే వంద సంవత్సరాలకు పైగా ఆయుషు కల్గిన రామసేతు వంతెన సేవలు చాలని అధికారులు భావించారు. ప్రస్తుతం రద్దీ పెరుగుతున్న దృష్ట్యా ఈ వంతెనను వన్‌వేగా ఉపయోగించు కోవచ్చు. లేదా లైట్ వెహికల్స్‌ను అనుమతించవచ్చు.కానీ పోలీసులు ఎందుకో స్పందించటం లేదు. ఇక ఈ వంతెనపై వేసిన తారు ధ్వంసం అయ్యింది.దీని మరమ్మతులు గురించి ఆర్అండ్‌బి శాఖ పట్టించుకోవటం లేదు.ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ వంతెన మరమ్మత్తులు చేయాలని ద్విచక్ర వాహనాలకు ఉపయోగించుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## 34 వాలెంటిర్ల పోస్టులకు ఆహ్వానం : అదనపు కమిషనర్

**తిరుపతి కార్పొరేషన్, అక్టోబర్ 7 ప్రభాతవార్త :**
తిరుపతి నగర పాలక సంస్థ సచివాలయాల పరిధిలో 34 వార్డు వాలెంటీర్ల పోస్టులు ఖాళీగా వున్నాయని, అర్హులైన వారు ఈ నెల 11వ తేదిలోపు దరఖాస్తు చేసుకోవాలని తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ అదపపు కమిషనర్ సునీత శుక్రవారం తెలిపారు. దరఖాస్తులను ఆన్‌లైన్‌లో వెబ్ సైట్ నందు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎంపిక అయిన వాలంటీర్‌కు నెలకు ఐదు వేల రూపాయిలు గౌరవ వేతనం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ నెల 11వ తేదిలోపు దరఖాస్తు చేసుకుంటె, 12వ తేది పరిశీలించి అర్హులైన వారికి 13వ తేది నియమించుకోవడం జరుగుతుందని అదనపు కమిషనర్ సునీత తెలిపారు.

## అమ్మవారి సేవలో ప్రముఖులు

**తిరుచానూరు,అక్టోబర్ 7 ప్రభాతవార్త:**



తిరుచానూరు శ్రీ పద్మా వతీ అమ్మవారిని శుక్రవా రం ఢిల్లీ హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ స్వర్ణకాంత్ శర్మ,సింగపూర్ హోం శాఖా మంత్రి షణ్ముగం, తిరుపతి రూరల్ ఎంపిపి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిలు వేర్వేరుగా దర్శించుకు న్నారు.వీరికి ఆలయ అధికారులు ఏఈఓ ప్రభాకర్‌రెడ్డి, సూపరింటెండెంట్ శేషగిరిలు ఘనంగా స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు.దర్శనానంతరం వేద మండపం వద్ద వేదాశీర్వచనం,అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందచేశారు.

## నేడు విద్యుత్ సరఫరా ఉండదు

**రేణిగుంట, అక్టోబరు 7 ప్రభాతవార్త:**
రేణిగుంట విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీఎస్‌పీడీసీఎల్ ఆపరేషన్స్ డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ప్రభాకర్ తెలిపారు. సబ్ డివిజన్ పరిధిలోని సబ్‌స్టేషన్ల మెయిం టెనెన్స్, మరమ్మతులు, విద్యుత్ లైన్‌లకు అడ్డంగా పెరిగిన చెట్ల కొమ్మలను తొలగించడం తదితర కారణాల వల్ల రేణిగుంట పట్టణం, తూకివాకం, ఎలమండ్యం, గువరాజుపల్లె, కరకంబాడి, గాజులమండ్యం సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

## యుటిఎఫ్ నేత ఆనందరావు మృతికి సిఐటియు సంతాపం

**తిరుపతి (విద్య), అక్టోబర్ 7 ప్రభాతవార్త :**
యుటిఎఫ్ తిరుపతి జిల్లా నాయకులు కొత్తపల్లి ఆనందరావు మృతి ప్రజాతంత్ర ఉద్యమానికి తీరని లోటుగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి తెలిపారు. శుక్రవారం బెంగళూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆనందరావు మరణించారని తెలిపారు. సామాజిక, ఉపాధ్యాయ సమస్యలపై సిపిఎస్ వ్యతిరేక పోరాటంలో చురుగ్గా పాల్గొన్నారని వివరించారు. ఆయన అంత్య క్రియలు ఆదివారం తన స్వగ్రామం వెదురుకుప్పం మండలంలోని ఆర్‌కెఎం పురంలో జరుగుతుందని తెలిపారు.

## కళ్యాణ వెంకన్నను దర్శించుకున్న నటి గౌతమి

**చంద్రగిరి, అక్టోబర్ 7 ప్రభాతవార్త:**



శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారిని శుక్రవారం ప్రముఖ సినీనటి, సామాజిక సేవకురాలు, ఒకప్పటి అగ్ర హీరోయిన్ గౌతమి దర్శించుకు న్నారు. ఈ సందర్భంగా ఆలయ సూపరింటెం డెంట్ ముని చెంగల్రాయులు ఆమెకు దర్శన ఏర్పాట్లు గావించి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## మహాపాదయాత్ర విజయవంతం కావాలి..!

**చంద్రగిరి, అక్టోబర్ 7 ప్రభాతవార్త:**
ఎంఎల్‌ఏ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు, తిరుపతి రూరల్ మండల ఎంపిపి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చేపట్టిన మహా పాదయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ శుక్రవారం శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయంలో వైసిపి చంద్రగిరి డివిజన్ అధ్యక్షుడు కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు కొటాల చంద్రశేఖరెడ్డి, పట్టణ అధ్యక్షుడు పార్లపల్లి చంద్రశేఖర్ రెడ్డి, ఎంపిటిసిలు బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి, మాదవరెడ్డి, సర్పంచ్‌లు భాస్కర్ రెడ్డి, వెంకటయ్య, నాయకులు కొత్తపాటి హరి, ముద్దికుప్పం రామమూర్తి, ప్రకాష్ రెడ్డి, రాంతేజ్ రెడ్డి, మట్టిరెడ్డి నవీన్‌కుమార్ రెడ్డి, భాను, తదితరులు పాల్గొన్నారు.



## బాలయ్య కుటుంబాన్ని పరామర్శించిన పులివర్తి నాని

**రామచంద్రాపురం, అక్టోబర్ 7 ప్రభాతవార్త:**



ఎన్ఆర్ కమ్మపల్లిలో అనారోగ్యంతో మృతి చెందిన బాలయ్య కుటుంబాన్ని, పివి పురంలో రామక్క కుటుంబాన్ని టిడిపి చంద్రగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పులివర్తి నాని పరామర్శించారు. ఈ సందర్భంగామృతుల భౌతిక కాయంపై పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టిడిపి సైనికుల్లాంటి కార్యకర్తను కోల్పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు తిరుమల రెడ్డి, నాయకులు జనార్ధన్ చౌదరి, కోరా హరిప్రసాద్, ఉమాపతి నాయుడు, కోటీశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గురూజీ సేవలో జడ్పీ చైర్మన్

**రామచంద్రాపురం, అక్టోబర్ 7 ప్రభాతవార్త:**



సి.రామాపురం సమీపంలోని శ్రీ బ్రహ్మశ్రీ గురూజీ ఆశ్రమంలో జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు శుక్రవారం గురూజీ ఆశీస్సులు తీసుకున్నారు. ఆశ్రమ నిర్వాహకులు ఆయనకు సాదర స్వాగతం పలికారు. అనంతరం ఆశ్రమ ప్రాంగణంలోని శ్రీ మహాలక్ష్మీ అమ్మవారిని దర్శించుకుని, వేదపండితుల ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఎవి బ్రహ్మానందరెడ్డి, జడ్పీటిసి ఢిల్లీరాణి భానుకుమార్ రెడ్డి, ఎంపిడిఓ రమణ ప్రసాద్, ఏఓ స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**చంద్రగిరి, అక్టోబర్ 7 ప్రభాతవార్త:**
విద్యుత్ సరఫరాలో సాంకేతికంగా తలెత్తే సమస్యలను సరిదిద్దేందుకై శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏడిఈ శేషాద్రి రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. మెరుగైన విద్యుత్ సరఫరా కొరకు మరమతులు చేయించి పునరుద్ధరించనున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు ఈ అసౌకర్యాన్ని గమనించి సహకరించాలని కోరారు.

# తిరుపతి డివిజన్

## టెన్నిస్ పోటీల్లో విక్రం అకాడమీ క్రీడాకారుల ప్రతిభ

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 7 ప్రభాతవార్త**



రోజా ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శ్రీదత్త టెన్నిస్ అకాడమీ ఎస్వీ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన పోటీల్లో విక్రమ్ టెన్నిస్ అకాడమీ క్రీడాకారులు తమ ప్రతిభను కనపర్చినట్లు అకాడమీ డైరెక్టర్ డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. అండర్-14, 18 సింగిల్స్‌లో బి.కరుణాకర్ విజేతగా నిలవగా, డబుల్స్ అండర్ 18 పోటీల్లో విజేతగా నిలిచాడు. అండర్-12 పోటీల్లో బి.జయసాయికుమార్ విజేతగా,అండర్-14 రన్నర్‌గా నిలిచారు. అండర్-18 పోటీల్లో ఎస్.దేవకి విజేతగా నిలవగా ఎస్.వినిత్ రన్నర్‌గా నిలిచారు. అండర్-14 సింగిల్స్‌లో సిహెచ్.చైతన్యశ్రీ విజేతగా నిలవగా, డబుల్స్ పోటీల్లో డివి.వెంకటేష్ విజేతగా నిలిచినట్లు వివరించారు. ఈసందర్భంగా క్రీడాకారులను అకాడమీ డైరెక్టర్‌తోపాటు కోచ్‌లు, మరియు క్రీడాకారులు వేణుగోపాల్,మధు తదితరులు అభినందించారు.

## మరణించిన పోలీస్ కుటుంబాలకు అండగా ఉంటాం : ఎస్పీ

**తిరుపతి క్రైం, అక్టోబర్ 7, ప్రభాతవార్త :**
విధి నిర్వహణలో మరణించిన పోలీసు కుటుంబాలకు అండగా ఉంటామని తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పోలీస్ సిబ్బంది సంక్షేమ దినం సమావేశం ఎంఆర్ పల్లి పోలీస్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిర్వహణలో మృతి చెందిన పోలీస్ కుటుంబాలకు, పదవి విరమణ పొందిన పోలీస్ కుటుంబ సభ్యులకు సమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు. అనునిత్యం పోలీస్ శాఖ తమకు అండగా ఉంటుందని సమస్యలు నిర్భయంగా చెప్పాలని సూచించారు. పోలీస్ కుటుంబ సభ్యులు సమస్యలను తెలుసుకోవడానికి ప్రత్యేకంగా వారిది పోలీసు కుటుంబాలకు పోలీస్ శాఖ తరపున అందవల్సిన ప్రయోజనాలను సత్వారమే అందించాలని అధికారులను ఆదేశించారు. విధి నిర్వహణలో మరణించిన హోంగార్డు రెడ్డప్ప సతీమణి ప్రమీలకు 5 లక్షల చెక్, హోం గార్డ్‌గా పని చేసి ఇటీవల పదవి విరమణ పొందిన విమలకి 5 లక్షల చెక్‌ను ఎప్పి అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సుప్రజ, ఏఓవనజాక్షి, హోంగార్డ్ డిఎస్పి లక్ష్మణ్ కుమార్, అసోసియేషన్ ప్రెసిడెంట్ సోమశేఖర్, శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

## సచివాలయాలకు మోదీ ఫోటోలను అందించిన చంద్రప్ప

**కేవీబీ పురం, అక్టోబరు 7 ప్రభాతవార్త:**



గ్రామ పంచాయతీ నిధుల దగ్గరుండి గ్రామాల్లో జరుగుతున్న అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం నిధులను అందిస్తున్నందున పంచాయతీ కార్యాలయాల్లో ప్రధాన మంత్రి మోదీ చిత్రపటాన్ని ఉంచడం సముచితమని భావించిన బీజేపీ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప వారి సొంత నిధులతో మోదీ అధికారిక చిత్రపటాలను తయారు చేయించి వారు మండల ఇన్‌చార్జిగా ఉన్న కేవీబీ పురం మండలంలోని 19 గ్రామ సచివాలయాలకు, ఎంపీడీవో కార్యాలయానికి మండల నాయకులతో కలసి మోదీ చిత్రపటాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా చంద్రప్ప మాట్లాడుతూ గ్రామాల్లో నేడు చూస్తున్న గ్రామ సచివాలయాలను రైతు భరోసా కేంద్రాలను, డిజిల్ లైబ్రరీలను ఇలా ప్రభుత్వ కార్యాలయాన్నింటిని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నరేగా నిధులతో నిర్మిస్తున్నదని తెలియజేశారు. ఇవి కాకుండా గ్రామాలను కలుపుతూ వేస్తున్న రోడ్లు, గ్రామాల్లో వేస్తున్న సిమెంటు రోడ్లు, నిర్మిస్తున్న మురికి కాలువలకు కూడా నిధులను కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నదని తెలిపారు. గ్రామాల్లో వీధి దీపాలను కూడా మోదీ ప్రభుత్వమే ఏర్పాటు చేస్తున్నదని, సబ్సిడీ ధరలకే పంట పనిముట్లు, ట్రాక్టర్లు ఇలా అనేక రకాలుగా మోదీ ప్రభుత్వం సహాయం చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబరు సూరిపాక వెంకటయ్య, మండల అధ్యక్షులు మునిశేఖర్‌యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి మల్లారం వెంకటకృష్ణయ్య, సుబ్రహ్మణ్యం, ఓబీసీ మోర్చా అధ్యక్షులు బాలకృష్ణ,ఉపాధ్యక్షులు వెంకటముని యాదవ్, మునిరాజ, లవకుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## పుత్తూరులో శ్రీరామ రథయాత్ర

**పుత్తూరురూరల్, అక్టోబరు 7 ప్రభాతవార్త:**
పుత్తూరు ఈశ్వరిగుడి వద్ద ఏకల్ అభియాన్ ఆంధ్రప్రదే శ్ చిత్తూరు ఆంచల్ వారు శ్రీరామ రథాన్ని



పూజలు చేసి ప్రారంభించారు.ఈ శ్రీరామ రథం చిత్తూరు జిల్లాలోఏకల్(ఏకోపా ధ్యా య) పాఠశాలలో జరుగు తున్న అన్ని గ్రామాలతో పాటు అనుబంధ గ్రామాల్లో ఊరేగింపు జరుగుతుంది. ఈ రథయాత్రను జిల్లాలోని ఎక్కువ గ్రామాలకు తీసుకెళ్లి భజనలతో, ధూపదీప నైవేద్యాలతో నిర్వహించి విద్యార్థులు, గ్రామస్థుల్లో దేశభక్తిని, దైవభక్తిని పెంపొందించడమే లక్ష్యంగా రథయాత్రను నిర్వహిస్తామని, ఈ రథం వచ్చిన గ్రామాల్లోని ప్రజలు శ్రీరాముని రథయాత్రను విజయవంతం చేయాలని చిత్తూరు అంచల్ అధ్యక్షుడు మేకల సుబ్రహ్మణ్యం కోరారు. కార్యక్రమంలో పుత్తూరు మున్సిపల్ చైర్మన్ హరి, సమితి సభ్యులు కోటకొండ బాబు, వెంకట్రాయులు, శేఖర్, శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యంరాజు, రమేష్, శంకర్, మధు, బాలకృష్ణ, అభియాన్ ప్రముఖ్ చిన్నదొర, అంచల్ కార్యాలయ ప్రముఖ్ వేణు, కార్యకర్తలు జ్ఞానప్రసన్న అరుణ, భువనేశ్వరి, సావిత్రి, నళిని, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా సాగుతున్న...పవిత్రోత్సవాలు

**తిరుపతి ప్రెస్‌క్లబ్,అక్టోబర్ 7 ప్రభాతవార్త:**
రేణిగుంట సమీపంలోని వికృతమాలలో వెలసిన శ్రీ సంతాన సంపద వెంకటేశ్వర స్వామివారి ఆలయం నందు 3 రోజులు పాటు జరిగే పవిత్రోత్సవాలు గురువారం వైభవంగా ప్రారంభమ య్యాయి. ఇందులో భాగంగా రెండవ రోజు శుక్రవారం ఉదయం స్వామివారికి స్నపన తిరుమంజనం సేవతో ప్రారంభించి, పవిత్రములను సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త డా॥పసుపులేటి హరిప్రసాద్ మరియు కుటుంబ సభ్యులు,ఆలయ ట్రస్టు సభ్యులు,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## రేపు శ్రీ త్యాగరాజ సంగీత,నృత్యోత్సవాలు

**తిరుపతి ప్రెస్‌క్లబ్,అక్టోబర్ 7 ప్రభాతవార్త:**
స్థానిక కెటి.రోడ్డులోని శ్రీ త్యాగ రాజ కల్చరల్ అకాడమీ సమావేశ మందిరంలో ఆదివారం సాయం త్రం 5 నుండి రాత్రి 8 గంటల వరకు శ్రీ త్యాగరాజ సంగీత, నృత్యోత్సవాలు నిర్వహిస్తున్న ట్లు శ్రీ త్యాగరాజ ఉత్సవ కమిటీ కార్యదర్శి కంచి రఘురామ్, కోశాధికారి మోహన్ సుందరం తెలిపారు.శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడుతూ గత రెండేళ్లుగా కరోనా కారణంగా సంగీత,నృత్యోత్సవాలను నిర్వహించలేక పోయామన్నారు. ప్రస్తుతం శ్రీ త్యాగరాజ కల్చరల్ అకాడమీ ఆడిటోరియం నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నాయని అన్నారు.ఈ నేపథ్యంలో వారం రోజుల పాటు నిర్వహించే సంగీత,నృత్యోత్సవాలను కేవలం ఒక్క రోజు మాత్రమే నిర్వహిస్తున్నామని చెప్పారు.ఈ సమావేశంలో శ్రీ త్యాగరాజ ఉత్సవ కమిటీ సభ్యులు దుర్గాప్రసాద్,జయరామ్‌లు పాల్గొన్నారు.




# రజక కుటుంబాల బహిష్కరణపై గాంధీకి వినతిపత్రం

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 7 ప్రభాతవార్త :**
శ్రీకాకుళం జిల్లాలోని జి.సిగడాం మండలంలోని గ్రామ సర్పంచ్ బాతువ గ్రామానికి చెందిన 40 రజక కుటుంబాలను గ్రామ బహిష్కరణ చేయడంపై ప్రభుత్వం వెంటనే చర్యలుతీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం పట్టణ తెలుగుదేశంపార్టీ మరియు బిజెపి పార్టీ, బిసి నాయకులు పట్టణంలోని బిక్షాలగోపురం వద్ద ఉన్న మహాత్మాగాంధీ విగ్రహంకు రజక సంఘ నాయకులు నల్లకండువాలు ధరించి వినతిపత్రం అందించి నిరసన ప్రదర్శన తెలిపారు. ఈసందర్భంగా రజక సంఘ నాయకులు సంజాకుల మురళీ, జాతీయ బిసి సంక్షేమ సంఘం తిరుపతి అధికార ప్రతినిధి పురుషోత్తంగౌడ్‌లు మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలోని జి.సిగడాం మండలంలోని గ్రామసర్పంచి బాతువ గ్రామానికి చెందిన 40 రజక కుటుంబాలను గ్రామ బహిష్కరణ చేయడం తగదన్నారు. దీనిపై ప్రభుత్వం వెంటనే చర్యలుతీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి దశరధాచారి, రెడ్డివారిగురవారెడ్డి, డాక్టర్ ఉమేష్‌రావు, తెలుగుదేశంపార్టీ తిరుపతి పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు చక్రాల.ఉష, బిసి నాయకుడు కోటచంద్రశేఖర్, బిజెపి పట్టణ అధ్యక్షులు కాసరం రమేష్, వంశీ, భాస్కర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి గడప గడపక పాదయాత్రం ఆరంభం

**- నా బిడ్డకు మీ అందరి ఆశీస్సులు కావాలి-పాదయాత్రకు ముఖ్యఅతిథులుగా విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి**
**-భారీ బహిరంగ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే భూమన, ఎం.పి. రెడ్డెప్ప**

తిరుపతిరూరల్, అక్టోబర్ 7 ప్రభాతవార్త: ప్రజలతో మమేకమై ప్రజా సమస్యల తెలుసుకోవ టానికి ప్రజా క్షేత్రంలోకి అడుగెడుతున్న తన కుమారుడు, తిరుపతిరూరల్ మండ లాధ్యక్షుడు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ప్రజలు ఆశీ ర్వదించాలని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కోరారు. చంద్ర గిరి నియోజకవర్గంలో గడప గడపకు మహా పాదయా త్రను శుక్రవారం శేషాచల నగర్ నుంచి ఎంపిపి మో హిత్‌రెడ్డి ప్రారంభించారు. అంతక మునుపు మంగళం జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో భారీ బహి రంగ సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథులుగా ఉప ముఖ్య మంత్రి నారాయణ స్వామి, చిత్తూరు ఎంపి రెడ్డెప్పరెడ్డి, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జయదేవనాయుడు పాల్గొ న్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో ఏడు నెలలు పాటు 6మండ లాల్లో 205 రోజులు పాటు 2014 గ్రామా ల్లో 1600 కిలోమీటర్లు మేరా పాద యాత్ర చేయను న్నారు. మంగళం లో జరిగిన బహిరంగ సభలో ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి మాట్లా డు తూ తండ్రి ఆశయాలు, ఆశీర్వాదంతో అతి చిన వయస్సులో గడప గడపకు పాదయాత్ర అనే బృహత్తరకార్యక్రమానికిశ్రీకారంచుట్ట డం ప్రసంశనీ యం అన్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి ప్రజాస్వా మ్యానికి అంకితమై ప్రజలకు నిస్వార్ధంతో సేవలు అందిస్తున్నారని తెలిపారు. తండ్రి పేరు నిలబెట్టే లా ప్రజల మన్నలు పొందాలని ఆకాంక్షించారు. చిత్తూరు ఎం.పి. రెడ్డెప్ప మాట్లాడ తూ పాద యాత్ర ద్వారా ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ నూత న ఒరవడికి దివంగత ముఖ్యమంత్రి వై.



యస్.రాజశేఖర్‌రెడ్డి శ్రీకారం చట్టా ని తెలిపారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి చెవిరెడ్డి తనయుడు మోహిత్ రెడ్డి పాదయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షి ంచారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి మాట్లాడుతూ మంగళ ంలో పేదల ఇళ్లు రిజిస్ట్రేషన్ కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మంగళం పంచాయతీలో ఇప్పటికే రూ.43కోట్ల రుపాయలతో రోడ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడా నిర్వహించని విధంగా చంద్ర గిరి నియోజకవర్గంలో రెవెన్యూ సద స్సులు,పంచాయతీఅభివృద్ధి సదస్సు లు నిర్వహించడం జరిగిందన్నారు. తాను పాకాల నుండి గడప గడప కు కార్యక్రమాన్నిప్రారంభిస్తానని, మోహి త్ మంగళం నుండి పాదయాత్ర చేస్తున్నాడని, ప్రజలు ఆశీర్వదిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళలు, సాంస్కృతి డైరెక్టర్ చిలమంద మునికృష్ణ, మార్కెట్ యార్డు డైరెక్టర్ చిలమంద అధికారులు పాల్గొన్నారు.

# జగన్‌ను మళ్లీ ఆదరించండి : మంత్రి రోజా

విజయపురం, అక్టోబరు 7 ప్రభాతవార్త : మండల కేంద్రమైన విజయపురంలో నాడు - నేడు పథకంలో భాగంగా ఆధునీకీకరించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె.రోజా ప్రారంభించారు. ఈ సందర్భ ంగా ఆమె మాట్లాడుతూ ఆస్పత్రిలో మరమ్మతు చర్యలు నిర్వహించి రోగులకు సౌకర్యవంతంగా ఏర్పాటు చేశామన్నారు. అనంతరం విజయపురం మిట్టూరులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందుతున్నాయని ప్రజలు దీనిని దృష్టిలో పెట్టుకుని జగన్మోహనరెడ్డిని మళ్లీ ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిడిఓ సతీష్, తహశీ ల్దారు అమరేంద్రబాబు, వైద్యాధికారి డాక్టర్ సోమ శేఖర్, ఎఓ రజనీకుమారి, ఎంఇఓ ఆంజనేయులు, ఆర్బికె ఛైర్మన్ గుణశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపిపి దశరధ, సింగిల్ విండో ఛైర్మన్ హరినాయుడు, సర్పంచ్‌లు మురళీకృష్ణారెడ్డి, జప మేరీ, నాయకులు శివరాజు, సతీష్‌యాదవ్, శేఖర్‌రాజు, గోపిరాజు, బాలకృష్ణా



నాయుడు, అంగన్‌వాడి కార్యకర్తలు, పంచాయతీ కార్య దర్శులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**నగరి రూరల్‌లో...**

నగరి రూరల్ మండలం బుగ్గఅగ్రహారం గ్రామంలో రూ. 21.80 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె.రోజా శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం రైతులకు అన్ని విధాలా మేలు చేస్తోందని తెలిపారు. రైతు భరోసా కేంద్రాన్ని నెలకొల్పి రైతులకు అవసరమైన అన్ని సేవలను వీటి ద్వారా అందిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, వైకాపా ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## 44వ చెక్ ఒలింపియాడ్ టోర్నమెంట్ డైరెక్టర్‌కి సన్మానం

తిరుపతి (క్రీడ), అక్టోబర్ 7 ప్రభాతవార్త : 44వ చెస్ ఒలింపియాడ్ టోర్నమెంట్ డైరెక్టర్ భరత్ సింగ్ చౌహాన్‌కి ఆంధ్రా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మా నం నిర్వహించారు. ఆయనను సన్మానించిన వారిలో ఆంధ్రా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు కెవివి శర్మ,ఆల్ ఇండియా చెస్ ఫెడరేషన్ కోశాధికారి నరేష్ శర్మ, తిరుపతి జిల్లా స్పోర్ట్స్ అథారిటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మురళీకృష్ణ, భీమాస్ గ్రూప్ ఆఫ్ హోటల్స్ ఛైర్మన్ కెఆర్ అశోక్, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం బోరాడ్ సభ్యుడు మధు, ఆల్ చిత్తూరు చెస్ డెవలప్‌మెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రసాద్ బాబు, హరి చౌహాన్ నాయక్, తిరుపతి చెస్ అసోసియేషన్ పి. రాజశేఖర్‌లు సన్మానించారు. తొలుత తిరుమలలోని శ్రీ వారిని దర్శించుకున్న అనంతరం సన్మాన కార్యక్రమం నిర్వహించారు.



తిరుమలలో శ్రీ వారి ఆలయం వెలుపల 44వ చెక్ ఒలింపియాడ్ టోర్నమెంట్ డైరెక్టర్ భరత్ సింగ్ చౌహాన్

## దేవస్థానం భూములు కౌవులకు బహిరంగ వేలం

వాకాడు, అక్టోబర్ 7, ప్రభాతవార్త : వాకాడు మండలం తుపిలి పంచాయితీ పరిధిలోని అన్నపూర్ణ దేవి సమేత కాశి విశ్వనాథ స్వామి దేవస్థానంకు చెందిన నూరు ఎకరాల భూమిని శుక్రవారం ఆ పరిధిలోని రైతులు భూములు కౌవులకు బహిరంగ వేలం నిర్వహించారు. భూములు కౌవులకు బహిరంగ వేలంలో ఎండోమెంట్ ఇన్స్‌ఫెక్టర్ శ్రీలత, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త తిరుమూరు సురేంద్ర నాథ్ రెడ్డి, వీఆర్‌వో శోభన్ బాబు, సర్పంచ్ మధుసూధన్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు, వాకాడు మాజీ వైస్ ఎంపిపి పాపా రెడ్డి, పురుషోత్తం రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు చంద్రారెడ్డి ఆధ్వర్యంలో బహిరంగ వేలం పాటలు ప్రారంభమైంది. పలు గ్రామాల నుంచి రైతులు భూములు దక్కించుకునేందుకు వేలం పాటకు రావడం జరిగింది. ప్రారంభం మొదట్లో కొంతసేపు స్వల్ప వాగ్వాదం జరిగింది. బిజెపి సీనియర్ నాయకులు పాపా రెడ్డి పురుషోత్తం రెడ్డి జోక్యం చేసుకుని రైతులను సర్దుబాటు చేశాడు. యధావిధిగా వేలం పాటలు కొనసాగాయి. దేవాలయానికి 18 లక్షల మూడు వేల రూపాయిలు డిపాజిట్ వచ్చిందని ఆలయ ధర్మకర్త తిరుమూరు సురేంద్ర నాథ్ రెడ్డి తెలిపారు.

## గంగమ్మకు రాహుకాలాభిషేకం



బోయకొండ(చౌడేపల్లి), అక్టోబర్ 7 ప్రభాతవార్త : శక్తిస్వరూపిణీ బోయకొండ గంగమ్మకు రాహుకాలాభిషేకాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహిం చారు. ఉదయాన్నే ఆలయంలో వేదపండితుల ఆధ్వర్యంలో విశేషాబి షేకం, అలంకరణ గావించారు. రాహుకాల సమయంలో అమ్మవారిని అభిషేకించడం వల్ల లోకశాంతి, ప్రజలు సుఖశాంతులతో ఉంటారని భక్తుల నమ్మకం, దీంతో రాహుకాలాభిషేకానికి విశేష స్పందన లభించింది. ఆలయ ఛైర్మన్ మిద్దింటి శంకరనారాయణ, ఇఓ చంద్రమౌళిల ఆధ్వర్యంలో అర్చక, అధికార సిబ్బంది సేవలందించారు.

## తెదేపా త్రిమూర్తులు ఎన్నికోట్లు తిన్నారో ప్రజలకు తెలుసు

**- ఎంసి ఛైర్మన్ విద్యాసాగర్**



కుప్పం, అక్టోబర్ 7 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలో కుప్పంలో తెదేపా త్రిమూర్తులు ఎన్నికోట్లు తిన్నారో ప్రజలకు తెలుసని ఎంసి ఛైర్మన్ విద్యాసాగర్ పేర్కొన్నారు. శుక్రవారం కుప్పంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కుప్పంలో సిఎం జగన్ పర్యటన అనంతరం దేశం శ్రేణుల వెన్నులో వణుకు పెట్టి అవాకులు చెవాకులు పేలుతున్నారన్నారు. టిడిపి అధికారంలో వస్తే ఎమ్మెల్సీ భరత్‌ను తెలంగాణాకు తరిమేస్తామని ఓ దేశం నేత పేర్కొనడం దారుణమని చంద్రబాబు నాయుడు ఎక్కడినుంచి వచ్చారో భరత్ కూడా అక్కడనుంచే వచ్చారన్నారు. కుప్పంలో అత ్యధికంగా ఉన్న వన్నియకులక్షత్రి యులకు సిఎం జగన్ అండగా నిలిచి భరత్‌కు ఎమ్మెల్యే సీటు కేటాయిస్తే అది జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. మాజీ పిసిఎస్ ఛైర్మన్ పత్రాల మునిరత్నం మాట్లాడుతూ స్థానిక ఎన్నికల ఓటమి అనంతరం దేశం శ్రేణులు దిక్కుతోచని స్థితిలో మాట్లాడుతున్నారన్నారు. సిఎం జగన్ చంద్రబాబు కుప్పంలో ఇల్లు కట్టుకునేలా చేశారన్నారు. సమావేశంలో మాజీ పిసిఎస్ ఛైర్మన్ పత్రాల మునిరత్నం, నేతలు సిపి మనోహర్, దండపాణి, విజయ్‌కుమార్, టెలికాం బోర్డు సభ్యుడు వెంకటేష్ పాల్గొన్నారు.

## కెసి హాస్పిటల్‌లో మోకాళ్ల శస్త్ర చికిత్స విజయవంతం



కుప్పం, అక్టోబర్ 7 ప్రభాతవార్త : కుప్పంలోని కెసి మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిలో శుక్రవారం రెండు మోకాళ్ల శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించినట్లు ఆస్పత్రి నిర్వాహకులు డా॥ మంజునాథ్, డా॥ బాలాజీ తెలిపారు. 68 ఏళ్ల వృద్ధుడికి రెండు మోకాళ్లు దెబ ్బతిని నడవలేని స్థితిలో ఉండగా అతనికి శస్త్ర చికిత్స నిర్వహించామన్నారు. ప్రస్తుతం రోగి ఆరోగ్యంగానే ఉన్నాడని తెలిపారు. ఇలాంటి అరుదైన శస్త్ర చికిత్సలకు గతంలో చెన్నై, బెంగళూరు నగరాలకు వెళ్లే వారని నేడు తక్కువ ఖర్చుతోనే కుప్పంలో వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.

## పాఠశాలల్లో విద్యా వాలంటీర్లనునిర్మించిన లోకా ఫౌండేషన్

వరదయ్యపాలెం,అక్టోబరు 6 ప్రభాతవార్త: సేవా కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుండే లోకా ఫౌండేషన్ (వన్ హ్యూమానిటీ కేర్) మొదటగా గ్రామాల్లో ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో త్రాగునీరువల్ల వచ్చే అనారోగ్యాలను నివారించడానికి పలు గ్రామాల్లో జలశుద్ధి విభాగం ద్వారా రక్షిత మంచినీరు (ఆర్.ఓ వాటర్ ప్లాంట్)ను ఏర్పాటు చేయడం జరిగింది. అదే విధంగా విద్యా విభాగ్ ద్వారా పాఠశాలలకు కావలసిన మౌళిక వసతులు కల్పించడం కోసం హై స్కూల్స్‌కు రక్షిత మంచినీరు (ఆర్.ఓ వాటర్ ప్లాంట్)ను ఏర్పాటు చేయడంతో పాటు, చిన్న పిల్లలలో రోగనిరోధక శక్తి పెరగాలని ప్రతినెలా పుష్యమీ నక్షత్రం రోజున స్వర్ణబిందు ప్రాశన జరుగుతుందని లోకా ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ లోకేష్ దాసాజీ తెలిపారు. ఈ విద్యా సంవత్సరం ఎక్కువ మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలకు భోదనా సిబ్బంది కొరత ఉందని వరదయ్యపాలెం మండల విధ్యాశాఖాధికారి సరస్వతి మరియు బుచ్చినాయుడు కండ్రిగ విద్యాశాఖాధికారి రవీంద్రనాద్ లోకా ఫౌండేషన్ దృష్టికి తీసుకెళ్లి సిబ్బంది కొరతను గతంలో మాదిరి పరిష్కరించ వలసిందిగా కోరారు. విద్యాశాఖాధికారులు విద్యావాలంటీర్లను ఏరా ్పటు చేసినందుకు లోకా ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు హరిగోపాల్‌రెడ్డి, సోషల్ యాక్టివిటీ వింగ్ ఇంచార్జి భువనేశ్వర్ పాల్గొన్నారు.



## దేవుని అభిషేకసేవలో...హైకోర్టు సిజె జస్టిస్ మిశ్ర

తిరుమల,అక్టోబర్ 7ప్రభాతవార్తప్రతినిధి: హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్‌మిశ్ర కుటుంబంతో కలసి శుక్రవారం తెల్లవారుజామునశ్రీ వేంకటేశ్వరస్వామి అభిషేకసేవలో పాల్గొన్నారు.

## క్యాన్సర్‌పై అవగాహన అవసరం :టిటిడి ఇఓ ధర్మారెడ్డి



తిరుపతి,అక్టోబర్ 7ప్రభాతవార్త: సమాజంలో మహిళలకు క్యాన్సర్ పట్ల అవగాహన ముఖ్య మని టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి చెప్పారు.మహిళలకు క్యాన్స ర్ పట్ల అవగాహన ముఖ్యమని, క్యాన్సర్‌ను తొలిదశలోనే గుర్తిస్తే పూర్తిగా నివారించవచ్చని చెప్పారు. తిరుపతి మహతిలో ప్రారంభమైన మూడురోజుల టిటిడి మహిళ ఉద్యోగుల అవగాహన సదస్సులో ఇఓ ధర్మారెడ్డి, సినీనటి గౌతమి, టిటిడి జెఇఓ సదాభార్గవి, స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ వెంగమ్మ, ఢిల్లీ స్థానిక సలహామండలి అధ్యక్షురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, శ్వేత సంచాలకురాలు ప్రశాంతి పాల్గొని క్యాన్సర్ నివారణ గురించి వివరించారు. గో ఆధారిత వ్యవసాయ ఉత్పత్తులను ఆహారంగా తీసుకుంటే క్యాన్సర్ రహిత సమాజాన్ని నిర్మించవచ్చని అన్నారు.

## సెలవులతో కొండ కిటకిట- సర్వదర్శనానికి 40గంటలు



తిరుమల,అక్టోబర్ 7 ప్రభాతవార్తప్రతినిధి: దసరా సెలవులు, పెరటాసిమాసం మూడవశని వారం రద్దీ కొండపై విపరీతంగా ఉంది. భక్తులు శిలాతోరణం వరకు వెలుపల క్యూలైన్లలో వేచిఉన్నారు. చలికి వణుకుతూ కనీస సౌకర్యాలు లేక ఇబ్బందిపడుతున్నారు. శుక్రవారం సాయంత్రానికి సర్వదర్శనానికి 40గంటలు సమయం పడుతుంది.

## వ్యవసాయ అంకుర సంస్థలకు గ్రాంటు పంపణి




తిరుపతిరూరల్, అక్టోబర్ 7 ప్రభాతవార్త: వ్యవసాయ అనుబంధ శాఖలైన అంకుర సంస్థలకు మూడో విడత గ్రాంటును శుక్రవారం ప్రాంతీయ పరిశోధన స్థానంలో పంపణి చేసారు. ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాల యం, కేంద్ర మంత్రిత్వ శాఖ ఆర్.కె.వి.వై-రఫ్తార్ ద్వారా అమలైతున్న అగ్రి బిజినెస్ ఇంక్యుబేటర్ ద్వారా 3వ బ్యాచ్‌కు 17 అంకుర సంస్థలకు అందజేసారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి డి.ఆర్. డాక్టర్ ఎస్.కలీముల్లా మాట్లాడుతూ దేశంలోని 29 ఇంక్యుబేటర్‌లలో మన రాష్ట్రానికి చెందిన అగ్రి బిజినెస్ ఇంక్యుబేటర్ ద్వారా ఇప్పటికివరకు మూడోవ బ్యాచ్‌తో కలిపి 41 స్టార్టప్‌కంపెనీలను రిజిస్టర్ చేయించుకున్నవారికి మొత్తం రూ.2.88 కోట్ల గ్రాంటును విడుదల చేసినట్లు తెలిపారు. దేశీయ కంపెనీలను, ఉత్పత్తులను ప్రోత్సహించటానికి కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న ఈ నిధులను సక్రమంగా వినియోగించుకుని, స్థానికంగా ఉద్యోగ అవకాశాలు పెంచుకుని, ఆర్ధిక పరిపుష్టికి తోడ్పడాలన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా కేంద్ర నిధులతో అమలవుతున్న అగ్రి బిజినెస్ ఇంక్యుబేటర్ ద్వారా వ్యవసాయ అంకుర సంస్థలను ర్పాటు చయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి అసోసియేట్ డీన్ డాక్టర్ కరుణసాగర్, విశిష్ట అతిధి మురళీనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముక్కంటి సేవలో అరబిందో ఏఈఎంఎస్ డైరెక్టర్



శ్రీకాళహస్తి, అక్టోబర్ 7 ప్రభాతవార్త శ్రీకాళహస్తీశ్వరాలయానికి శుక్రవారం అరబిందో 108, 104, 102 సర్వీస్‌కి సంబందించిన అరబిందో ఏఈఎంఎస్ డైరెక్టర్ సంపత్ కుమార్‌రెడ్డి కుటుంబసభ్యులతో విచ్చే శారు. వీరికి ఆలయ దక్షిణగో పురం వద్ద ఆలయాధికారులు స్వాగ తం పలికి దర్శన ఏర్పాట్లు చేపట్టా రు. ఆలయంలో వెలసిన స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించుకున్నారు. అనంతరం వీరికి దక్షిణామూర్తి సన్నిధి వద్ద ఆలయాధికారులు స్వామిఅమ్మవార్ల తీర్థప్రసాదాలతో పాటు శేషవస్త్రాలను అందించి సత్కరించారు. అనంతరం అరబిందో డైరెక్టర్ సంపత్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 108,104, తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్(102) సర్వీసులను మెరుగుపరచి తద్వారా ప్రజలకు మరింత మెరుగయ్యేలా చేయడానికి ముందుంటామన్నారు. దర్శన ఏర్పాట్లును పర్యవేక్షించిన వారిలో తిరుపతి జిల్లా మేనేజర్ పవన్‌కుమార్ మరియు ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ మోహన్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎట్టకేలకు పారిశుధ్య కార్మికుల జీతాలు విడుదల

**- ఎఐటియుసి పోరాట ఫలితం**

పుత్తూరు, అక్టోబరు 7 ప్రభాతవార్త : ఎఐటియుసి అనుబంధ ఎపి మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ సమ్మె, నాయకులు చర్చల ఫలితంగా పుత్తూరు ప్రభుత్వాస్పత్రిలో పారిశుధ్య కార్మికుల జీతాల సమస్య కొంత వరకు పరిష్కారమైంది. ఆరు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని పారిశుధ్య కార్మికులు 12 రోజులుగా సమ్మె చేస్తున్నారు. సంబంధితకాంట్రాక్టర్‌తో ఎఐటియుసి నాయకులు చర్చలు జరపగా కార్మికులకు తక్షణం రెండు నెలల జీతం ఇచ్చేందుకు అంగీకరించారు. అలాగే మరో 15 రోజుల్లో మిగిలిన నాలుగు నెలల జీతం చెల్లిస్తానని కాంట్రాక్టర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా అధ్యక్షుడు మహేంద్ర మాట్లాడుతూ కార్మికులకు నాలుగు నెలల జీతంతో పాటు పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. ముఖ్యమంత్రి విడుదల చేసిన జిఓ 549 మేరకు పారిశుధ్య కార్మికులకు జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ నెల 20వ తేదీ లోగా జీతాలు చెల్లించకపోతే తమ పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు మహేష్, గోపి, కార్మికులు ఇందిర, పద్మ, శివమ్మ, అంకమ్మ, శీను, సుజాత తదితర కార్మికులు పాల్గొన్నారు.




## రోడ్డుపై ఒంటరి ఏనుగు హల్‌చల్

పలమనేరు,అక్టోబర్ 7 ప్రభాతవార్త:ఓ ఏనుగు నిత్యం పలమనేరు సమీపంలోని అటవీ ప్రాంతం వద్ద ఉన్న జాతీయ రహదారిపై హల్ చల్ చేస్తుంది. మండలంలోని జగమర్ల వద్ద జాతీయ రహదారికి ఇరువైపులా అడవీ ప్రాంతం కావడంతో ప్రతి రోజు ఓ ఒంటరి ఏనుగు రోడ్డు దాటుతూ హల్‌చల్ చేస్తుంది.నిత్యం సాయంత్రం సమయంలో ఆ ఏనుగు రోడ్డుపై ప్రత్యక్షం కావడంతో ప్రయాణికులు,ద్విచక్రవాహన దారులు ఆదోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల సైతం ఓ ఏనుగు రోడ్డు దాటుతుండగా ఓ కారు ఢీ కొంది.ఈ ప్రమాదంలో కారు పాక్షికంగా దెబ్బతినడంతో పాటు ఏనుగుకు గాయాలు కావడం జరిగింది.తరచూ రోడ్లపై ఏనుగులు సంచరిస్తున్న క్రమంలో సమందిత అధికారులు జాతీయ రహదారికి ఇరువైపుల సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తే వాహనదారులు ఆ బోర్డులను గమనించి వాహనాలను నడపడం ద్వారా కాస్త వరకు ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## ఆజాదీఅమృత్‌మహోత్సవ్‌లో పుంగనూరుకు అవార్డు



పుంగనూరు, అక్టోబరు 7 ప్రభాతవార్త : ఆజాదకా అమృత్ మహోత్సవ్ 2021-22కు గానూ రాష్ట్రస్థాయిలో పుంగనూరు మున్సిపాలిటీకు ఉత్తమ అవార్డు లభించింది. ఈమేరకు ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి, రాష్ట్ర మంత్ర ులు పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి,ఆదిమూలపు సురేష్‌ల చేతుల మీదుగా మున్సిపల్ ఛైర్మన్ అలీంబా షా,కమీషనర్ నర్సింహప్రసాద్‌రెడ్డిలు శుక్రవారం అవార్డును అందుకునా ్నరు.ఈసందర్భంగా ఛైర్మన్ అలీంబాషా,కమీషనర్ నర్సింహప్రసాద్‌రెడ్డిలు మాట్లాడుతూ పట్టణంలో వివిధ అభివృద్ధిపనులకు మంత్రి పెద్దిరెడ్డి ,ఎంపిలు మిధున్‌రెడ్డి,రెడ్డెప్పలతో పాటూ రాష్ట్రజానపదకళల అకాడమీ ఛైర్మన్ కొండవీటి నాగభూషణం,పిఎంకె ఉడా ఛైర్మన్ వెంకటరెడ్డి యాదవ్‌ల సూచనలే ప్రధాన కారణమన్నారు. వీరితో పాటూ అన్నివార్డుల కౌన్సిలర్లు,కోఆప్షన్‌సభ్యులు ప్రతి కార్యక్రమానికి పూర్తిస్థాయిలో సహకరించడం ముదావహమన్నారు. ఈఅవార్డు వెనుక మున్సిపల్ కార్మికులు,సిబ్బంది తోడ్పాడు ఉందన్నారు.

# ప్రతిభకు పేదరికం అడ్డుకారాదు

**- ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి**



రేణిగుంట, అక్టోబరు 7 ప్రభాతవార్త: ప్రతిభకు పేదరికం ఎప్పటికీ అడ్డుకారాదని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. క్రీడా ప్రతిభను చాటుకోవడానికి వెస్ట్ బెంగాల్లో ఈ నెల 16వ తేదీ జరిగే లెగ్ వాలీబాల్ జాతీయ ఛాంపియన్‌షిప్ 2022 మ్యాచ్ ఆడడానికి వెళుతున్న రేణిగుంట పట్టణం జ్యోతినగర్‌కు చెందిన క్రీడాకారులు లలిత్‌కిషోర్, పవన్‌లకు ఎమ్మెల్యే 30 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. జాతీయ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొనడానికి అర్హత సాధించిన క్రీడాకారులను ఆయన అభినందించారు. పేదరికం ప్రతిభకు అడ్డుకారాదన్నారు. ప్రతిభావంతులను ప్రోత్సహించడానికి తాను ఎప్పుడూ సిద్ధమన్నారు. జాతీయ ఛాంపియన్‌షిప్ కైవసం చేసుకుని శ్రీకాళహస్తి నియోజకవర్గం పేరును జాతీయ స్థాయిలో నిలబెట్టాలని కోరారు. మధన్న ఇచ్చిన స్ఫూర్తితో ఛాంపియన్‌షిప్ సాధిస్తామని ధీమా వ్యక్తం చేయడంతో పాటు ప్రోత్సహించిన ఆయనను క్రీడాకారులు ధన్యవాదాలు తెలిపారు. కోచ్ అమర్‌నాథ్, వైకాపా నేతలు నాని, భరత్, రమేష్ తదితరుతు క్రీడాకారులను అభినందించారు.

## పాడిరైతులకు అండగా జగనన్న ప్రభుత్వం ఉంటుంది

తొట్టంబేడు, అక్టోబర్ 7 ప్రభాతవార్త : పాడిరైతులకు అండగా ఎన్నడూ జగనన్న ప్రభుత్వం ఉంటుందని ఎంఎల్ఏ బియ్యపుమధుసూధన్‌రెడ్డి కుమార్తె బియ్యపుపవిత్రారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని చోడవరం పంచాయతీ గద్దగుంట గ్రామం నందు పాడిరైతులకు సొసైటీ యార్డ్ లేకపోవడంతో ఇబ్బందిపడుతున్న విషయాన్ని పవిత్రారెడ్డి దృష్టికి తీసుకురావడంతో వెంటనే ఆమె ఎంఎల్ఏ దృష్టికి తీసుకువెళ్ళడంతో వెంటనే పాలసొసైటీ అధికారులకు పాడిరైతులకు ఆదేశాలు జారీచేయడంతో స్పందించిన అధికారులు గద్దగుంట గ్రామంలో మిల్క్ సొసైటీని ఏర్పాటుచేసి పవిత్రారెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశానికి వెన్నెముకగా ఉన్న రైతులకు ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నడూ అండగా ఉంటారని, వారిబాటలోనే నియోజకవర్గ ఎంఎల్ఏ బియ్యపుమధుసూధన్‌రెడ్డి పయనిస్తూ ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా తానున్నానంటూ భరోసా ఇస్తూ, రైతులకు అండగా ఉన్నారన్నారు. గద్దగుంటలో పాలసొసైటీని ఏర్పాటు చేసిన సందర్భంగా పాడిరైతుల తరపున ఎంఎల్ఏకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పాలసొసైటీ ఛైర్మన్ మధుసూధన్(చిట్టి), డైరెక్టర్ హరనాథ్‌రెడ్డి, జయరాంరెడ్డి, అరవింద్, నాగరాజు, సంజీవ్, శంకర్, ధనంజయులు, కుమార్, చంద్ర, మరియు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.



# శ్రీ కామాక్షి సమేత మూల స్థానేశ్వర ఆలయంలో యాగశాల



రేణిగుంట, అక్టోబరు 7 ప్రభాతవార్త: రేణిగుంట మండలం గాజులమండ్యం శ్రీ కామాక్షి సమేత మూల స్థానేశ్వర ఆలయంలో విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని గణపతి హోమం తో యాగశాలకు అంకురార్పణ జరిగింది. జువ్వల జయలక్ష్మి, మోహన రామిరెడ్డి దంప తుల సౌజన్యంతో యాగశాల ప్రారంభమైంది. ఆలయ నిర్వాహకులు జువ్వల ధనంజయరెడ్డి దంపతులచే వేదపండితులు శ్రీ గణపతి యాగాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంత రం శ్రీ కామాక్షి అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. దేవాలయ మూల విరాట్ శ్రీ మూలస్థానేశ్వర స్వామికి ప్రత్యేక అభిషేకాలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి యాగంలో పాల్గొని ఆ తరువాత దేవిదేవరులను దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.